



దసరా.. సరదా!

- అంబరాన్నంటిన అమలాపురం దసరా ఉత్సవాలు
- చెడీతాలింఖానా విన్యాసాలతో మరింత శోభాయమానం
- మంత్రి సుభాష్, ఎంపీలు, ఎమ్మెల్యే తదితరులు హాజరు
- డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ మీనా ఆధ్వర్యంలో బందోబస్తు

చిత్రాలు.. అమలాపురంలో అమ్మవారిని దర్శించుకుంటున్న డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా.. ← చెడీ తాలింఖానాలో విన్యాసాలు

7



ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా

ఎస్పీ ఆయుధ పూజ

అమలాపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా దసరా పండుగను పురస్కరించుకుని గురువారం ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ చేశారు. దుర్గాదేవికి పూజాదికాలు నిర్వహించిన తరువాత పోలీసులకు వినియోగించే అన్నిరకాల తుపాకులు, వాహనాలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఏటా ఆనవాయితీగా చేపట్టే ఆయుధ పూజను నిర్వహించామని తెలిపారు. విజయాలకు చిహ్నమైన విజయదశమి అందరికీ విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, డీఎస్పీ ప్రసాద్, పట్టణ సీఐ వీరబాబు, రూరల్ సీఐ సంపత్‌కుమార్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



డిజిటల్ అరెస్ట్!

సెట్టు వేస్తారు.. సెట్ చేసి కొట్టేస్తారు!

మోసం ఇలా..

ఇతర రాష్ట్రాల నుంచి సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లోని డాక్టర్లు, బడా వ్యాపారులు, విశ్రాంత ఉద్యోగుల వివరాలు తెలుసుకుంటారు. దీని కోసం స్థానికంగా ఉన్న యువకులకు ఉద్యోగాలిచ్చి ఆయా ప్రాంతాల్లోని ప్రముఖుల నెంబర్లు సేకరించి తతంగం ఆరంభిస్తారు. ఓ గదిలో పోలీస్ అధికారి గది మాదిరిగా సెట్టు వేస్తారు. స్కైప్, వాట్సాప్, టెలిగ్రాం ద్వారా కాల్ చేస్తారు. డీపీలు పోలీసుల డ్రెస్సుల్లో ఫొటోలే ఉంటాయి. ఎస్పీ, డీఐజీ, ఐజీ వంటి పెద్ద హోదాల పేర్లతో పరిచయం చేసుకుని ఐడీ కార్డు చూపిస్తారు. వివిధ కారణాలను చూపుతూ ఆయా వ్యక్తుల అనుపానువులకు అనుగుణంగా భయపెడతారు. ఎవరైనా కాస్త వాయిస్ పెంచి ప్రశ్నిస్తే నకిలీ అరెస్టు వారెంట్లు మెసెంజర్ ప్లాట్ ఫాంల ద్వారా పంపిస్తారు. ఎవరికైనా ఈ విషయం చెబితే ఇంటికి వచ్చి సంకెళ్ల వేసి తీసుకెళతామని బెదిరిస్తారు. కేసులో ఉన్న సొమ్మును డిపాజిట్ చేయాలని హుకుం జారీ చేస్తారు. ఒక వేళ నిర్దోషి అని తేలితే వెనక్కి ఇచ్చేస్తామంటారు. సైబర్ కేటుగాళ్లు తాము చెప్పిన చిన్న చిన్న బ్యాంకు ఖాతాలకు ఆర్టీజీ ఎస్ ద్వారా సొమ్ములు జమ చేసుకుంటారు. వాటిని వెంటనే డ్రా చేసేస్తారు. లేదా భారీ కొనుగోళ్లకు ఈ డబ్బులను చెల్లిస్తారు.

డిజిటల్ అరెస్ట్ లేనేలేదు..

సెట్టు వేసి డబ్బులు కొట్టేయడమే డిజిటల్ అరెస్టులో ముఖ్యాంశం. ఇటువైపు వ్యక్తి భయం పైనే పూర్తిగా ఆధారపడి మోసం చేస్తారు. అక్రమంగా సంపాదించిన వాళ్ల తమ లావాదేవీలు బయట పడతాయనే భయంతో కొందరు మోసపోతున్నారు. ఇందులో ఎక్కువగా డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు ఉండడం గమనార్హం. డిజిటల్ అరెస్టు చట్టంలో ఎక్కడా లేదు. కేవలం ఊహ మాత్రమే.

రాజమహేంద్రవరంలో ఓ ప్రముఖ డాక్టర్‌కి స్కైప్ ద్వారా వీడియోకాల్ వచ్చింది. అవతల యూనిఫాంలో ఉన్న ఓ పోలీసు ఉన్నతాధికారి మాట్లాడుతున్నారు. ఆ అధికారి కూర్చున్న గదిలో జాతీయ పతాకం, బ్యానర్ వంటివన్నీ ఉన్నాయి.. మీరు విదేశాలకు హవాలా ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు పంపిస్తున్నట్టు తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నాడు. అరెస్టు వారెంట్, ఏవేవో పోలీస్ ముద్రలతో ఉన్న పత్రాలను చూపించాడు. డిజిటల్ అరెస్టు చేస్తున్నామని చెప్పారు. ఎవరికైనా ఈ విషయం చెబితే ఇంటికొచ్చి అరెస్టు చేస్తామని భయపెట్టారు. ముందుగా మనీ లాండరింగ్‌లో తాము గుర్తించిన రూ.3.50 కోట్లు డిపాజిట్ చేయాలని..కేసులో మీ ప్రమేయమేమీ లేదని తేలితే ఆ డబ్బు తిరిగి ఇచ్చే స్తామని చెప్పాడు. ఆ డాక్టరు దఫదఫాలుగా నెల రోజుల్లో రూ. 3.50 కోట్లు డిపాజిట్ చేసేశాడు. ఆ తర్వాత విషయం తెలిసింది. ఆ డాక్టరు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్ర యించాడు. ఓ రూ.40 లక్షలు హోల్డు చేశారు. మిగతా సొమ్ము సైబర్ నేరగాళ్లు స్వాహా చేసేశారు..

- (రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ఇది మరోచోట జరిగిన ఘటన.. డిజిటల్ అరెస్టు అంటూ ఓ 35ఏళ్ల లేడీ డాక్టర్‌ను భయపెట్టి వివస్త్రను చేశారు. పలానా చోట పుట్టుమచ్చలు ఉంటే మీరే నిందితులని, తమకు నిర్ధారణ చేయాలంటూ పోలీస్ దుస్తుల్లో ఉన్న కేటుగాళ్లు నమ్మించారు. స్క్రీన్ రికార్డింగ్ ద్వారా ఆ మహిళ వివస్త్రగా ఉన్న వీడియో తీశారు. అది చూపించి రూ.8 లక్షలు దోచేశారు.

ఇది రాజమహేంద్రవరంలోనే జరిగిన ఘటన.. సింగరేణి కాలరీస్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ తర్వాత ఇక్కడ స్థిరపడ్డారు. ఆయనకు స్కైప్ కాల్ వచ్చింది. హవాలాలో అతని అకౌంట్ ద్వారా విదేశాలకు డబ్బు వెళ్లిందని, కేసులు తేలే వరకూ డిజిటల్ అరెస్టులు చేస్తున్నామని చెప్పారు. రూ.60 లక్షలు దోచేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఏడాదిలో 20 కేసులకుపైగా నమోదయ్యాయి. రాజమండ్రికి చెందిన ఎయిర్ పోర్ట్ విశ్రాంత ఉద్యోగిని కూడా వారం రోజులు డిజిటల్ అరెస్టు పేరుతో ఇంట్లో నిర్బంధించేశారు.

డిజిటల్ అనే పదాన్ని ఉపయోగించి ఏకంగా అరెస్టులు చేసేస్తున్నారు. బాగా చదు వుకున్నోళ్లు సులభంగా అరెస్టై, కాలు కదప డం లేదు. ఆర్థిక నేరాలకు సంబంధించి డిజిటల్ అరెస్టు ఓ పెద్ద సమస్యగా పరిణమించింది. కస్టమ్స్, ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల అధికారులుగా వ్యవ హరిస్తూ పేరున్న వ్యక్తులు, ప్రముఖులు, ధనవంతులను మోసం చేసి డబ్బు కాజేస్తు న్నారు.ప్రధాని మోదీ సైతం 'మన్ కీబాత్' రేడియో ప్రసంగంలో డిజిటల్ అరెస్టుల బా రినపడొద్దని హెచ్చరించారంటే..ఊహాజనిత అరెస్టు సమాజంపై ఎంతటి ప్రభావం చూపిస్తోందో అర్థం చేసుకోవచ్చు.

- ఉమ్మడి జిల్లాలో 20కిపైగా కేసులు
- ప్రముఖులే టార్గెట్‌గా వ్యవహారం
- అక్రమ లావాదేవీలే పెట్టుబడి
- భయపెట్టి భారీగా లాగుడు
- మోసపోతున్న ఉన్నత చదువరులు
- రూ.3.50 కోట్లు ఇచ్చేసిన ఓ డాక్టర్
- రిటైర్డ్ ఉద్యోగులు సైతం బలి
- డిజిటల్ అరెస్టు.. చట్టంలో లేదు
- డబ్బు దోపిడీకి గురైతే వెనక్కిరాదు
- అప్రమత్తతే ఆయుధం

డౌట్ వస్తే.. డయల్ 112

కాల్ వస్తే వ్యక్తిగత, ఆర్థిక, బ్యాంకు తదితర సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదు.ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు చెప్పకూడదు. లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఫోన్‌లో కాల్- బ్లాకింగ్ ఉపయోగించడం ద్వారా మోసపూరిత నెంబర్లు బ్లాక్ చేయవచ్చు. సైబర్ మోసగాళ్లని అనుమానం వచ్చిన వెంటనే 112కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఒకవేళ అప్పటికే మోసపోతే 1930కి ఫిర్యాదు చేయవచ్చు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. సైబర్ నేరాల్లో ఒకసారి డబ్బు నేరస్తుల చేతిలోకి వెళితే తిరిగి మళ్లీ మన చేతుల్లోకి రావడం దాదాపుగా అసాధ్యమని చెప్పవచ్చు. ఒకవేళ అప్పటికే మన అదృష్టం కొద్దీ బ్యాంకు ఖాతాలో మిగిలిన సొమ్మును పోలీసులు హోల్డు చేసినా.. కోర్టు, బ్యాంకుల నిబంధనలను దాటుకొని మన జేబులోకి వచ్చేసరికి కనీసం ఏడాది పడుతుంది.

శంకరగుప్తం డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతులకు న్యాయం చేస్తా

చనిపోయిన చెట్లను పరిశీలించిన మంత్రి నిమ్మల.. ఆదుకుంటామని హామీ





చనిపోయిన కొబ్బరి చెట్లను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు.. కేశనపల్లిలో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

మలికిపురం, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): కేశనపల్లిలో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం కేశనపల్లిలో శంకరగుప్తం డ్రెయిన్ పరీవాహక ప్రాంతంలో చనిపోయిన కొబ్బరి చెట్లను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేశనపల్లి హైస్కూలు వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లపాటు ఒక రూపాయి కూడా కాల్వలపై ఖర్చు పెట్టకపోవడంతో విధ్వంసం ఏర్పడిందన్నారు. కేశనపల్లి రైతుల సమస్యను పరిష్కరిస్తామని, గతంలో మిగిలిపోయిన ఎనిమిదిన్నర కిలోమీటర్ల డ్రెడ్జింగ్ పనిని పూర్తిచేస్తామని, దీనికోసం రూ.9.47 కోట్లు గట్లు ఎత్తు చేసేందుకు రూ.6.03 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేశామని ఆర్థికశాఖ వద్ద ఆగిందన్నారు. సముద్రపు పోటు ఉప్పు నీటితో కళకళ్లాడే కొబ్బరి చెట్లు తలలు వాల్చడం రైతును, చూసిన మమ్మల్ని ఆవేదనకు గురిచేశాయన్నారు. మీ కచ్చితంగా సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల కిందట డెల్టాకు బడ్జెట్ ఉండేది కాదని, తాను మంత్రిని అయ్యాక బడ్జెట్‌లో రూ.200 కోట్లు పెట్టించామన్నారు. వేసవి కాలంలో పనులు మొదలు పెట్టడానికి ప్రయత్నిద్దామన్నారు. రైతుల కష్టాలను తొలగించాలనే దృక్పథంతోనే తతంగం లేకుండా పనిచేయాలనే తలంపుతో ఇరిగేషన్‌లో నిష్ణాతులైన అడ్వైజర్ వెంకటేశ్వరరావును ఈఎన్‌సీ నరసింహమూర్తిని తీసుకువచ్చానన్నారు. సభలో వారిని ఉద్దేశించి పోలవరమే కాదు కేశనపల్లిని కూడా చూడాలని సూచించారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ శంకరగుప్తం డ్రెయిన్ 23 కిలోమీటర్ల పరిధిలో రెండు వైపులా అర కిలోమీటరు దూరంలో 15 గ్రామాలు ఈ ఉప్పునీటి బారిన పడ్డాయన్నారు. దీనితోపాటు నియోజకవర్గంలోని 60 గ్రామాలు భూగర్భ జలాలు కలుషితం అయ్యాయని, వంద మంది డయాలసిస్ రోగులు ఈ ప్రాంతంలో ఉన్నారన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఈ ప్రాంతం వలసల ప్రాంతంగా మారుతుందన్నారు. శంకరగుప్తం డ్రెయిన్ రాజోలు దుఃఖదాయినిగా అభివర్ణించారు. శంకరగుప్తం డ్రెయిన్ విధ్వంసంతో నియోజకవర్గంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. ఎనిమిది కిలోమీటర్ల డ్రెడ్జింగ్‌తోపాటు డ్రెయిన్‌కు ఇరువైపులా గట్లు వేస్తేనే పరిష్కారం లభిస్తుందన్నారు. స్థానిక సర్పంచ్ యెనుముల నాగు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని, సహకార రుణాలపై వడ్డీ రాయితీ ఇవ్వాలని కోరారు. అడబాల నాని మాట్లాడుతూ చమురు సంస్థలను భాగస్వామ్యం చేయాలని కోరారు. మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే దేవ రైతులతో కలిసి విధ్వంసమైన కొబ్బరి తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ,టీడీపీ ఇన్‌చార్జి అమూల్య, జలవనరులశాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, జలవనరులశాఖ ఈఎన్‌సీ నరసింహమూర్తి, ఆర్డీవో మాధవి, ఎంపీపీ ఎంవీ సత్యవాణి, ఏఎంసీ చైర్మన్ వెంకటలక్ష్మి, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, మంగెన భూదేవి, ఎంపీపీ కడలి శ్రీదుర్గ, డీసీ పినిశెట్టి బుజ్జి పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, డీటీవో శ్రీనివాస్

నేడు ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం

- కోనసీమ జిల్లావ్యాప్తంగా 7,709 మందికి రూ.11.56 కోట్ల విడుదల
- వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం,అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లకు రాష్ట్రప్రభుత్వం శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేయనుంది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం పేరిట ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లలో అర్హత సాధించిన ఒక్కొక్కరికీ రూ.15వేల ఆర్థిక సాయాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో నేరుగా ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నారు. జిల్లాలో మొత్తం 7709 మందికి రూ.15వేల వంతున సహాయాన్ని అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శుక్రవారం కలెక్టరేట్ నుంచి మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లతో జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు మేలు చేకూర్చే లక్ష్యంతో ఈ సహాయాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా వాహనాల నిర్వహణ ఖర్చులు, బీమా, రిపేరు, ఫిట్‌నెస్ వంటి అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఏపీలో రిజిస్టర్ అయిన వాహనాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, ప్రభుత్వం విధించిన నియమ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందజేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 7,709 మంది లబ్ధిదారులకు రూ. 11.56 కోట్ల మేర ఆర్థిక సాయం అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. కాగా అమరావతి నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లలో అర్హత కలిగిన వారికి డీబీటీ విధానంలో ఈ సహాయాన్ని అందిస్తారు. శనివారం అమలాపురంలోని గోదావరి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొంటారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్‌తోపాటు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, జీఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ సువిజయ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డుకు 'లొల్ల' ఎంపిక

7

భవిష్యత్తు భారతావనికి దిశా నిర్దేశం కావాలి : డీఈవో

అల్లవరం, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): భావి భారతావనికి ఉపాధ్యాయులు దిశానిర్దేశం కావాలని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా, సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీ అన్నారు. ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సు డైరెక్టర్ పి.పల్లయ్యశర్మ అధ్యక్షతన ఇండక్షన్ ట్రైనింగ్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డీఈవో, ఏపీసీలు మాట్లాడుతూ విద్యతోనే సమగ్ర విద్యా ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు. ఉత్తమ విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు, ఉపవిద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశరావు, ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, వైవీవీ సత్యనారాయణ, పి.రమేష్‌బాబు, ఎంఏకే భీమారావు, ఎంవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బస్సు సర్వీసు పునరుద్ధరణ

అమలాపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గత కొన్ని రోజుల నుంచి నిలిపివేసిన అమలాపురం డిపో నుంచి హైదరాబాద్ వెళ్లే (బీహెచ్ఎల్) ఏసీ బస్సు సర్వీసును పునరుద్ధరించినట్టు జిల్లా ప్రజారవాణాధికారి ఎస్టీపీ రాఘవకుమార్ తెలిపారు. గురువారం నుంచి ప్రారంభించిన ఈ సర్వీసును ప్రతీరోజు అమలాపురం నుంచి హైదరాబాద్‌కు నడుపుతున్నామన్నారు. అమలాపురం డిపో నుంచి రాత్రి 8.30 గంటలకు, హైదరాబాద్ బీహెచ్ఎల్ నుంచి రాత్రి 7.45కు బయలుదేరుతుందన్నారు. వెబ్‌సైట్ ద్వారా ప్రయాణికులు రిజర్వేషన్ సదుపాయాన్ని పొందడంతోపాటు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భాషా పండితుల పదోన్నతులపై హర్షం

అమలాపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా 1300 మంది భాషా పండితులకు పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా పండిత పరిషత్ అధ్యక్షుడు అల్లుమిల్లి శ్రీనుబాబు హర్షం వ్యక్తంచేశారు. గత ఆరేళ్లుగా డీఈవో పూల్‌లో ఉంటూ భాషా పండితులు ప్రతీ సంవత్సరం స్కూలు మారుతూ ఎన్నో ఇబ్బందులతో పనిచేస్తున్నారని, అయితే దసరాను పురస్కరించుకుని ప్రభుత్వం 1300 మంది భాషా పండితులకు పదోన్నతి కల్పించడం అభినందనీయని, సహకరించిన విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్.. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా

గాంధీజీకి కలెక్టర్, ఎస్పీల నివాళి

అమలాపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : గాంధీ జయంతి సందర్భంగా గురువారం అమలాపురంలోని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులు జాతిపిత మహాత్మాగాంధీకి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి యువతరం గాంధీజీ ఆశయాల కోసం ప్రతీ ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరారు. ఏవో కాశీవిశ్వేశ్వరరావుతోపాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాహుల్‌మీనా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చేసిన స్వాతంత్రోద్యమ పోరాటాన్ని గుర్తు చేస్తూ అహింసా మార్గంలో ఆయన చూపిన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ రాహుల్ మీనాతోపాటు ఏఎస్పీ ప్రసాద్, ఉద్యోగులు మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు.



అక్రమంగా నిల్వ చేసిన దీపావళి మందుగుండు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

బాణసంచా అక్రమ నిల్వలపై పోలీసుల దాడి

మండపేటలో రూ.5 లక్షల విలువ చేసే సామగ్రి స్వాధీనం.. అనుమతి లేకుండానే తయారీ కేంద్రం

మండపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): లైసెన్సు లేకుండా దీపావళి మందుల తయారీకోసం నిల్వ ఉంచిన రూ.5 లక్షల విలువ చేసే ముడిసరుకును పట్టణ పోలీసులు గురువారం దాడి చేసి సాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ దారం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రావులపేటలో అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్నారని తమకు అందిన సమాచారం మేరకు దాడిచేయగా, ఇంటిలో నిల్వ ఉంచిన ముడిసరుకు సూర్యకారం గంధకం, అల్యూమినియం బూడిద, బొగ్గు, పొడి తదితర ముడిసరుకుతోపాటుగా 2,500 కిలోల మతాబుల మందునిల్వలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని సీఐ తెలిపారు. మందుగుండు సామగ్రి నిల్వచేసిన యజమానిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబడిన మందుగుండు సామగ్రి విలువ రూ.5లక్షలు ఉంటుందని చెప్పారు. దాడుల్లో పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు గిరిజనుల హత్య

- మావోయిస్టుల ఘాతుకం
- బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన 103మంది మావోయిస్టులు

చర్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గడ్‌లోని బీజాపూర్, సుకుమా జిలాల్లో మావోయిస్టులు ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ గ్రామానికి చెందిన మడకం భీమా(45)ను మావోయిస్టులు గురువారం అతని ఇంటి ఆవరణలోనే దారుణంగా కత్తులతో పొడిచి చంపేశారు. భీమా 2018లో తెలంగాణలోకి వెళ్లిపోయి, ములుగు జిల్లాలో ఓ ఎస్ఐతో కలిసి పని చేశాడని, గ్రామంలో పోలీస్ క్యాంప్ పెట్టిన తరువాత తిరిగి వచ్చి, ప్రజలను బెదిరిస్తూ, రూ.లక్షలు దోచుకుంటున్నాడని, భూములు ఆక్రమిస్తున్నాడని అందుకే హత్య చేశామని మావోయిస్టులు ఓ లేఖలో పేర్కొన్నారు. అలాగే సుకుమా జిల్లా కిష్టారం అడవుల్లో ఓ గిరిజనుడిని మావోయిస్టులు హతమార్చారు. ఇదిలా ఉంటే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గంగలూరు అడవుల్లో గురువారం సాయంత్రం ఎన్‌కౌంటర్ జరిగింది. ఒక మావోయిస్టు చనిపోయాడు. మరోవైపు, బీజాపూర్ జిల్లా పోలీసులు ఎదుట గురువారం 103 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయారు. వీరిలో 22 మంది మహిళలున్నారు. లొంగి పోయిన వారిలో 47మందిపై మొత్తం కలిపి రూ.1.06కోట్ల రివార్డులున్నట్టు ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 421మంది మావోయిస్టులు అరెస్టయ్యారని, 410 మంది లొంగి పోయారని, 137 మంది ఎన్‌కౌంటర్లలో మృతి చెందారని వెల్లడించారు.

అసభ్య పోస్టుల కేసులో అంజద్ బాషా పీఏ అరెస్టు

- కడప కోర్టులో హాజరు.. బెయిల్ మంజూరు

కడప క్రైం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిపై అసభ్య పదజాలంతో ఉన్న వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా పీఏ షేక్ మహ్మద్‌ఖాజాను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అతన్ని కడప ఎక్సైజ్ కోర్టులో హాజరు పరచగా.. సొంత పూచీకత్తుపై అతనికి కోర్టు బెయిలు మంజూరు చేసింది. ఆ వివరాలను కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ రామకృష్ణ విలేకరులకు వివరించారు. కడప అక్బర్ వీధికి చెందిన షేక్ మహ్మద్ ఖాజా మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు పీఏగా పనిచేస్తున్నాడు. 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డిపై కడప అలంఖాన్‌పల్లెకు చెందిన విజయలక్ష్మి అసభ్యకరంగా మాట్లాడారు. ఆ వీడియోను అంజద్‌బాషా అతని సోదరుడు అహ్మద్‌బాషా ప్రోద్బలంతో సోషల్ మీడియాలో షేక్ మహ్మద్‌ఖాజా పోస్టు చేశాడు. ఈ వీడియో వైరల్ కావడంతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు అంజద్‌బాషా, అహ్మద్‌బాషా, షేక్ మహ్మద్‌ఖాజాలపై కేసు నమోదు చేశారు. షేక్ మహ్మద్ ఖాజాను బుధవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. గురువారం కోర్టులో హాజరు పరిచారు. ఎవరైనా సోషల్ మీడియాలో అసభ్యకరమైన వీడియోలు పోస్టు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

'సిట్' ముందు హాజరైన మిథున్‌రెడ్డి

విజయవాడ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి విజయవాడలోని సిట్ అధికారుల ముందు శుక్రవారం హాజరయ్యారు. ప్రతి సోమవారం, శుక్రవారం సిట్ అధికారుల ముందు హాజరవ్వాలని కోర్టు బెయిల్ ఉత్తర్వుల్లో షరతు విధించింది. దాని ప్రకారం మిథున్‌రెడ్డి సిట్ కార్యాలయానికి వచ్చి పుస్తకాల్లో సంతకం చేశారు. ఇటీవలే ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి విడుదలైన విషయం తెలిసిందే.



సర్జరీ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు చక్రవర్తి, పక్కన సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తదితరులు

'సత్యసాయి' ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ సేవలు

- గుండె, యూరాలజీ విభాగంలో అందుబాటులోకి సేవలు

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రూ.8 కోట్ల విలువైన అత్యాధునిక రోబోటిక్ సర్జరీ వ్యవస్థను సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సభ్యుడు చక్రవర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి ధ్యేయమైన విలువలు, కరుణ, ప్రేమతో కూడిన అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎస్ఎస్ ఇన్నొవేషన్స్ అనే భారతీయ సంస్థ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తగ్గట్లు ఈ రోబోటిక్ శస్త్ర చికిత్స వ్యవస్థను అభివృద్ధి చేసిందన్నారు. ఈ వ్యవస్థతో శరీరంలోని సున్నితమైన ప్రాంతాలకు కూడా అత్యంత కచ్చితత్వంతో, సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలను సులభతరంగా చేయవచ్చని వెల్లడించారు. రోబోటిక్ సర్జరీకి రూ.లక్షలు ఖర్చు అవుతుందని, కానీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పూర్తి ఉచితంగా అందుతుందని స్పష్టం చేశారు.



రోబోటిక్ సర్జరీ యంత్రాలు

ములకలచెరువు కేంద్రంగా
నకిలీ మద్యం తయారీ

- రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం
- స్పిరిట్, బాటిళ్లు, పరికరాలు సీజ్.. 9 మంది అరెస్టు



నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్న దృశ్యం.. స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాక్సులు

రాయచోటి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా ములకలచెరువులో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపి రూ.1.75కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, ఆయన అనుచరుడు రాజు ములకలచెరువుకు సమీపంలోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న పాత డాబాను అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. ఈ మద్యాన్ని వాహనం ద్వారా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పలు ప్రభుత్వ మద్యం షాపులకు కూడా ఈ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పెద్దతిప్ప సముద్రం మండలంలో తనిఖీలు నిర్వహిస్తూ.. నకిలీ మద్యం తీసుకెళ్తున్న వాహనాన్ని నిలిపారు. బాటిళ్ల మీద ఉన్న లేబుల్‌ను స్కాన్ చేశారు. అయితే స్కాన్ కాకపోవడంతో అనుమానం వచ్చి విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్‌కు ఫిర్యాదులు అందడంతో అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి శుక్రవారం ఈ దాడులు చేశారు. 15 వేల నకిలీ మద్యం బాటిళ్లు, 1050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1500 లీటర్ల బ్లెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, 4 వేల మద్యం సీసా మూతలు.. స్టిక్కర్లు, మద్యం బాటిళ్లు తయారు చేసే పరికరాలు, ఇతర సామగ్రి, నకిలీ మద్యం సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, అనంద న్, ఒడిశా రాష్ట్రం బ్రహ్మపూర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన స య్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజు, నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు, ములకలచెరువులోని రాక్‌స్టార్ ప్రభు త్వ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేశారు.



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

నిందితుల్లో తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి పీఏ

రాజేశ్ తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పీఏగా పనిచేస్తున్నారు. ఇతని పేరుతో ఉన్న వాహనం ద్వారానే నకిలీ మద్యం సరఫరా చేస్తున్నారు. దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నకిలీ మద్యం తయారీ వెనుక తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకుల సమీప బంధువుల ప్రమేయం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నకిలీ మద్యం తయారీలో జిల్లాలోని పలువురు టీడీపీ నాయకుల హస్తం ఉన్నట్టు కూడా ఆరోపణలు వినిస్తున్నాయి. నియోజకవర్గంలోని పలు బెల్ట్‌షాపులు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లోనూ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.

గ్యాంగ్ రేప్ కేసు నిందితులకు రిమాండ్

- గత నెల 25న చిత్తూరు సమీపంలో బాలికపై అఘాయిత్యం

చిత్తూరు అర్బన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల చిత్తూరులో ఇంటర్ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సాయినాథ్ మీడియాకు వివరించారు. గత నెల 25వ తేదీన చిత్తూరు నగర సమీపంలో ఉన్న నీవా నగర వనం పార్కుకు వచ్చిన యువ జంటను ముగ్గురు యువకులు బెదిరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ జంటలోని యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 29వ తేదీన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన మహేష్, కిశోర్, హేమంత్‌ను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ముగ్గురు నిందితులకు పోక్సో కోర్టు ఈ నెల 16 వరకు రిమాండ్ విధించింది. నిందితుల్లో ఒకరైన మహేష్ ఓ బాలికను ఈవ్ టీజింగ్ చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. కిశోర్ 2022లో నగరంలోని ఓ వైన్ షాపులో పనిచేస్తుండగా అక్కడి మద్యాన్ని బ్లాక్‌లో విక్రయించాడని అతనిపై కేసు నమోదైంది. కాలక్షేపం కోసం పార్కులకు వచ్చే ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకుని వారు కలిసున్న దృశ్యాలను వీడియో తీసి వారిని బెదిరించడం.. వారి వద్ద ఉన్న నగదు, బంగారాన్ని లాక్కోవడం.. లైంగిక వేధింపులకు పాల్పడటం.. వీరి నేర ప్రవృత్తిగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కాగా.. నిందితుల్ని స్థానిక డీపీవో కార్యాలయం నుంచి అర కిలో మీటరు దూరంలో ఉన్న కోర్టు వరకు బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు.

హోటల్ సిబ్బందిపై వైసీపీ నేత నాగార్జున యాదవ్ దాడి

- అల్పాహారం ఆలస్యంగా ఇచ్చారని దౌర్జన్యం
- ఇరువురికి గాయాలు.. కేసు నమోదు



హోటల్ యజమాని కొడుకు ప్రేమ్‌కుమార్

సత్తెనపల్లి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అల్పాహారం తీసుకురావడంలో ఆలస్యం అయిందని హోటల్ యజమాని, సిబ్బందిపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ అతని అనుచరులు రెచ్చిపోయారు. వారిపై దాడి చేసి గాయపర్చారు. ఈ దాడి ఘటన గురువారం రాత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని తాలూకాసెంటర్‌లో జరిగింది. రాత్రి 10 గంటల సమయంలో నాగార్జున యాదవ్ అతని అనుచరులు పట్టణంలోని గుడ్‌మార్నింగ్ హోటల్‌కు టిఫిన్ చేసేందుకు వచ్చారు. టిఫిన్ అందించడం ఆలస్యమవుతుందని నాగార్జునయాదవ్ అతని అనుచరులు గొడవకు దిగారు. హోటల్ యజమాని శేఖర్, అతని కుమారుడు ప్రేమ్‌కుమార్, వర్కర్ నాగేశ్వరరావుపై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రేమ్‌కుమార్, వర్కర్‌కు గాయాలయ్యాయి. తనతో పెట్టుకుంటే అబ్బూరు ఊరు ఊరంతా కదిలొస్తుందంటూ హోటల్ యజమాని శేఖర్‌ను నాగార్జున యాదవ్ బెదిరించారు. దాడి ఘటనపై హోటల్ యజమాని శేఖర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



హోటల్ యజమానిపై దౌర్జన్యం చేస్తున్న వైసీపీ నాయుకుడు యనమల నాగార్జునయాదవ్





మహాశక్తి యాగం చివరి రోజు అమ్మవారికి హారతి ఇస్తున్న స్వామి పరిపూర్ణానంద సరస్వతి, లలితా సహస్రనామ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ముగిసిన మహా క్రతువు

- కాకినాడ శ్రీపీఠంలో వైభవంగా మహాశక్తి యాగం పూర్ణాహుతి
- దిగ్విజయంగా శతకోటి లలితా సహస్రనామ కుంకుమార్చన

సర్పవరం జంక్షన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రమణయ్యపేటలోని శ్రీపీఠం గోశాల ప్రాంగణంలో స్వామి పరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో పదకొండు రోజులు జరిగిన 3వ మహాశక్తి యాగం గురువారం ముగిసింది. వెయ్యి కోట్ల లలితా సహస్రనామ కుంకుమార్చన లక్ష్యంతో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు మహా క్రతువు నిర్వహించారు. మూడు పర్యాయాలుగా జరిగిన మహాశక్తి యాగంలో వేలాది మంది భక్తుల నడుమ ఇప్పటివరకు 300 కోట్ల లలితా సహస్రనామ కుంకుమార్చన పూర్తి చేసుకున్నట్టు పరిపూర్ణానంద తెలిపారు. ఈ మహా క్రతువులో భాగస్వాములైన మహిళామూర్తులంతా ధన్యులేనన్నారు. త్రికరణ శుద్ధి కలిగిన మనసుతో ఓ తపస్సులో భక్తులు పాల్గొని శతకోటి కుంకుమార్చనలో భాగస్వాములుగా నిలిచారని, వీరికి అమ్మ అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచం గుర్తించేలా ప్రముఖ ఆధ్యాత్మిక శక్తికి కాకినాడ బిందువు కావాలనేదే తన ఆకాంక్ష అన్నారు. వెయ్యికోట్ల కుంకుమార్చనతో ఇక్కడో ఓ మహాశక్తిని చూస్తారన్నారు.



పూర్ణాహుతిలో ద్రవ్యాలు సమర్పిస్తున్న స్వామి

గత 25 సంవత్సరాలుగా శ్రీపీఠం ఆస్థాన విద్వాంసులుగా సంగీత సేవలందిస్తున్న వినుకోట వెంకటేశ్వరరావు బృందాన్ని ఘనంగా సత్కరించగా శ్రీపీఠం చైర్మన్ పిన్నమనేని సుధీర్‌రాజు సువర్ణ అంగుళీకాలను ప్రదానం చేశారు. చివరిరోజున ఐశ్వర్యాంబిక అమ్మవారికి రజత కవచంతో విశేష అలంకరణ చేశారు. వేద పండితులు, రుత్వికుల మంత్రోచ్చారణల తో పలు రకాల విశేష ద్రవ్యాలతో స్వామి పరిపూర్ణానంద చేతులమీదుగా మహా పూర్ణాహుతిని అత్యంత వైభవంగా జరిపారు.

వాడపల్లి వెంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలకు
పందిరిరాట ముహూర్తం

ఆత్రేయపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. గురువారం ఉదయం ఆలయంలో వేదపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు జరిపి పందిరి రాట ముహూర్తం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, ఈవో, ఉప కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను సచివాలయంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు మంత్రులు వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, సవిత, కొండపల్లి శ్రీనివాసరావుకు వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఉప కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు అందించారు. ప్రసాదం, స్వామివారి చిత్రపటం అందజేసి శాలువాలతో సత్కరించారు.



దేవదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం



పందిరిరాటకు పూజ చేస్తున్న అర్చకస్వాములు. చిత్రంలో ఈవో సూర్యచక్రధరరావు

దేశంలో మరోసారి స్వదేశీ ఉద్యమం

- మేకిన్ ఇండియాతో స్వయం సమృద్ధి
- ఖాదీ సంతలో స్టాళ్లు తిలకించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించేందుకు మరోసారి స్వదేశీ ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్య మైదానంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖాదీ సంతను చివరి రోజైన శుక్రవారం ఆయన సందర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన స్టాళ్లను తిలకించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ నడిపిన స్వదేశీ ఉద్యమాన్ని ప్రధాని స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. స్వదేశీ అంటే పాత చింతకాయ పచ్చడి కాదని, నిత్య నూతనమని వ్యాఖ్యానించారు. ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి నినాదాలతో ఆర్థిక స్వావలంబన కోసం అడుగులు వేస్తున్నామన్నారు. రక్షణ రంగం, విదేశాంగ విధానం, మన దేశ ఆర్థిక విధానం, విదేశీ పెట్టుబడులు తదితర అన్ని విషయాల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఖాదీ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించడానికి అవసరమైతే సినీ నటులను కూడా ప్రచారంలో ఉపయోగించుకునే ఆలోచన ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ఖాదీ సంతలో వస్త్రాలను చూస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మహిళలు

బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తపన చౌదరి, ఖాదీ సంత కన్వీనరు క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్, నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, రొంగల గోపి, నర్సిపల్లి హారిక, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణారావు, కరుటూరి శ్రీనివాసరావు, వీరా వీరాంజనేయులు, కాలెపు సాయిరామ్, శెట్టిపల్లి శివనాగరాజు పాల్గొన్నారు. స్వదేశీ వస్తు వినియోగంపై మద్దిపాటి రజని ప్రతిజ్ఞ చేయించారు.

సామర్లకోట భీమేశ్వరాలయంలో
కార్తీక మాస ఉత్సవాలకు శ్రీకారం

సామర్లకోట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): పంచారామ పుణ్యక్షేత్రమైన సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో కార్తీక మాస ఉత్సవాలకు అర్చకులు శుక్రవారం రాట ముహూర్తం చేశారు. ఈవో బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ (బాబు), సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాదరావు, అలోక్‌చంద్ర జైన్, బాడితమాని లక్ష్మి, మందపల్లి భాను వెంకటపద్మ, తాతపూడి అరుణ్‌వంశీ, గొలితి సత్యనారాయణ పాల్గొన్నారు.



రాట ముహూర్తం చేస్తున్న ఈవో, పాలకమండలి సభ్యులు

ఉమ్మడి జిల్లా టెన్నిస్ ఎంపికలకు 70 మంది క్రీడాకారుల హాజరు



టెన్నిస్ పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్న వ్యాయామోపాధ్యాయులు

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అండర్-14, 17 స్కూల్ గేమ్స్ ఎంపికలు కె.శ్రీనివాసరావు, పి.సుధారాణి పర్యవేక్షణలో జరిగాయి. టెన్నిస్ ఎంపికలకు 70 మంది బాల, బాలికలు హాజరయ్యారు. వ్యాయామోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, కార్యదర్శి మాచరరావు, కోశాధికారి నాగలింగేశ్వరరావు, సీనియర్ పీడీలు ఎల్.జార్జి, పట్టాభిరామం, టెన్నిస్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమార్, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ రవిరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డుకు 'లొల్ల' ఎంపిక



లొల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం

ఆత్రేయపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్మూలనలో లొల్ల గ్రామం ఆదర్శనీయంగా నిలిచి రాష్ట్ర స్థాయి స్వచ్ఛ అవార్డుకు ఎంపికైంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్ల పంచాయతీ స్వచ్ఛ అవార్డుకు ఎంపిక కోసం ఈనెల 6న చంద్రబాబు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం స్వచ్ఛ భారత్ అవార్డును అందుకోనున్నారు. లొల్ల పంచాయతీలో ముగ్గురు గ్రీన్ అంబాసిడర్లతో ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడిచెత్త వేర్వేరుగా సేకరించడంతో పాటు వర్మికం పోస్టు తయారు చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించి స్వచ్ఛ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో సర్పంచ్ జగన్నాథం, కార్యదర్శి కృష్ణామాచార్యులు ఎంతగానో కృషిచేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా లొల్ల గ్రామంలో 90 శాతం అపారిశుధ్యం నిర్మూలించడంలో తీవ్ర కృషిచేశారు. ఈ నేపథ్యంలో లొల్ల పంచాయతీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది.

అందరి సహకారంతోనే సాధ్యం...



ప్రజలందరి సహకారంతోనే తమ గ్రామం రాష్ట్ర స్థాయిలోనే ఆదర్శనీయంగా నిలవడం హర్షనీయం. గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడిచెత్తను సేకరించడంలో ప్రజలు ఎంతగానో సహకరిచడం ద్వారానే ఇది సాధ్యమైంది. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సమష్టి కృషితో తమ గ్రామం ఈ అవార్డుకు ఎంపిక కావడం ఆనందదాయకం.

సర్పంచ్, కాయల జగన్నాథం

అవార్డుల పంట...

'తూర్పు'కు మూడు రాష్ట్ర స్థాయి అవార్డులు

రాజమహేంద్రవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమానికి సంబంధించి తూర్పుగోదావరి జిల్లాకు జిల్లాకు మూడు రాష్ట్రస్థాయి అవార్డులు, 51 జిల్లా స్థాయి అవార్డులు వచ్చినట్టు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ప్రకటించారు. ఈనెల 6న అవార్డులు అందుకోనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల కేటగిరీలో 2 విభాగాల్లోనూ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొ రేషన్‌కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఇన్‌చార్జి కమిషనర్‌గా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉన్నారు. స్వచ్ఛ బస్టేషన్ కేటగిరీలో కొవ్వూరు బస్టాండ్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. ఆర్టీసీకి చెందిన వై.కుమార్ అందుకోనున్నారు.

స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో
పి.వెంకటాపురం ఆశ్రమ స్కూల్

సర్పవరం జంక్షన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై ప్రతీ నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన కాకినాడ రూరల్ పి.వెంకటాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ ఆశ్రమ స్కూల్ (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్) ప్రతిష్ఠాత్మక స్వచ్ఛాంధ్ర రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. బాలికల గురుకుల ఆశ్రమంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలలో ప్రతీ మూడో శనివారం విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం కోసం మొక్కల పెంపకం, సంరక్షణ, ఆరోగ్య సంరక్షణపై స్కూల్ ప్రిన్సిపాల్ పరిమళ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మెరుగైన పనితీరు కనబరుస్తున్న పాఠశాలలను ఇటీవల ప్రభుత్వం నియమించిన కమిటీ సందర్శించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బాలిక గురుకుల పాఠశాల్లో మూడో శనివారంతోపాటు సెలవు రోజుల్లో పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంతో పచ్చదనం వెల్లివిరిసేలా విద్యార్థులు, అధ్యాపకులు సమష్టిగా కృషి చేయడంతో ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపిక చేసినట్టు శుక్రవారం ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రస్థాయిలో తమ స్కూల్‌కి రావడం పట్ల ప్రిన్సిపాల్ పరిమళ ఆనందం వ్యక్తం చేశారు.

'ఎలైట్'కు స్వచ్ఛ పరిశ్రమ అవార్డు

పెద్దాపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అవార్డుల్లో స్వచ్ఛ పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) అవార్డును ఎలైట్ ఇనుస్ట్రుమెంట్స్ పరిశ్రమ దక్కించుకుంది. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో ఈ అవార్డు దక్కించుకున్నట్టు ఎలైట్ ఇనుస్ట్రుమెంట్ కమర్షియల్ మేనేజర్ కృష్ణ తెలిపారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ క్లీన్ ఇండస్ట్రీ పాలసీని అనుసరిస్తున్నందుకు స్వచ్ఛ పరిశ్రమ అవార్డును పొందింది.

తునిలో మృతదేహం కలకలం

ముఖంపై దారుణ గాయాలు
కొట్టి చంపారనే అనుమానాలు



ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

తుని రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని పట్టణంలో వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. తుని రైల్వే ఫ్లైఓవర్ నర్సీపట్నం బస్టాండ్ సమీపంలో ముఖంపై దారుణమైన గాయాలతో గుర్తు పట్టలేనంతగా ఉన్న యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తుని రూరల్ సీఐ చెన్న కేశవరావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రప్పించి ఆధారాలు సేకరించారు. ఎవరైనా కొట్టి చంపి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖంపై తప్ప ఎక్కడా ఎటువంటి గాయాలు కనిపించడం లేదు. సమీపంలో ఉన్న ఒక మద్యం బాటిల్‌ను స్వాధీనం చేసుకుని అది ఎక్కడ కొనుగోలు చేశారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పరిశీలించారు. వివిధ కోణాల్లో దర్యాప్తుకు సంబంధించి స్థానిక పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దసరా.. సరదా!

- అంబరాన్నంటిన అమలాపురం దసరా ఉత్సవాలు
- ఉభయ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు
- డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ మీనా ఆధ్వర్యంలో బందోబస్తు
- ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



అమలాపురంలోని ఓ వీధిలో విన్యాసాల దృశ్యం



పట్టణంలో ఊరేగిన ఓ వాహనం



ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన



అగ్నితో అబ్బురపరుస్తూ...

అమలాపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సంబరం అంబరాన్నంటింది.. ఆనందం ఉరకలేసింది.. వీధులన్నీ ఒక్కటయ్యాయి.. దసరా శోభను సంతరించుకున్నాయి.. పోటాపోటీగా ఉత్సవాలను నిర్వహించారు. అమలాపురం అంతా ఆనందంతో నిండిపోయింది. విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం అమలాపురం లో జరిగిన చెడీ తాలింఖానా ఉత్సవ ఊరేగింపులు కనుల పండువగా జరిగాయి. వేలాది మంది ప్రజలు ఉత్సవాలను తిలకించారు. భారీ బందోబస్తు నడుమ అమలాపురంలోని వివిధ ప్రాంతాల్లోని ఏడు వీధులకు చెందిన ఉత్సవ ఊరేగింపుల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చెడీ తాలింఖానా ప్రదర్శనలు చూపరులను కనువిందు చేశాయి. ఒక్కో వీధికి ఒక్కో వాహనాన్ని ఊరేగింపుగా పురవీధుల గుండా తీసుకువచ్చారు. అమలాపురం పట్టణం చెడీతాలింఖానా జాతరతో గురువారం రాత్రి కిక్కిరిపోయింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా వారే దగ్గరుండి పర్యవేక్షించారు. ఏటా మాదిరిగానే ఉభయ రాష్ట్రాల నుంచి వేలాదిగా ప్రజలు అమలాపురంలో చెడీ తాలింఖానా ఉత్సవాలను చూసేందుకు తరలివచ్చారు. ముఖ్యంగా పట్టణంలోని గండువీధి, రవణంవీధి, రవణం మల్లయ్యవీధి, నల్లా వీధి, మహిపాలవీధి, కొంకాపల్లి, శ్రీరామపురంలకు చెందిన ఊరేగింపుల్లోని కొన్నిటిలో చెడీ తాలింఖానా విన్యాసాలు అలరించాయి. కళ్లకు గంతలు కట్టుకుని పొట్టపై కొబ్బరికాయలు, కూరగాయలు ఉంచి కత్తితో నరికేందుకు చేసే అద్భుత విన్యాసం చెడీ తాలింఖానాల్లో ప్రత్యేక సంతరించుకుంది. కర్రసాములు, కత్తిసాము, అగ్గి బరాటా విన్యాసాలతో ఉత్సవాలను రక్తికట్టించారు.

సందడి చేసిన ప్రజాప్రతినిధులు



కత్తులతో ప్రదర్శన చేస్తున్న ప్రజాప్రతినిధులు

అమలాపురంలో జరిగిన చెడీ తాలింఖానా ఉత్సవాలను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సందర్శించారు. ఆయా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు ఆయా వీధుల్లో తిరిగి పటాకత్తులు చేతబట్టి విన్యాసాలు చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌బాలయోగి, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడుతో పాటు బీజేపీ నాయకుడు నల్లా పవన్‌కుమార్, అడబాల సత్యనారాయణ, యాళ్ల దొరబాబు, జనసేనకు చెందిన అనేక మంది నాయకులు ఆయా పురవీధుల్లో తిరుగుతూ ఊర్రూతలూగించారు.

డీఐజీ పర్యవేక్షణ..



పర్యవేక్షిస్తున్న డీఐజీ, ఎస్పీ

అమలాపురంలో జరిగిన చెడీ తాలింఖానా ఉత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. డ్రోన్లు, బాడీటచ్ కెమెరాలు, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు. ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అడ్మిన్ ఎస్పీ ప్రసాద్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు రాత్రి ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో పర్యటించి బందోబస్తును పర్యవేక్షించారు. ట్రాఫిక్‌ను మళ్లించారు. అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత పరిస్థితుల నడుమ దసరా ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో అటు పోలీసు యంత్రాంగం, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

సరదగా బయలుదేరి అంతలోనే కన్నుమూసి..

బైక్‌ను ఢీకొన్న కారు
అక్కడికక్కడే ఇద్దరు మృతి
ఒకరికి తీవ్రగాయాలు



ప్రమాదానికి కారణమైన కారు



మృతి చెందిన ఓ వ్యక్తి

పెరవలి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకుల వారిపాలెం జాతీయ రహదారి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలివి.. ఖండవల్లికి చెందిన కంతేటి పోసియ్య (20), బొంతు వెంకటేశ్వరరావు (34), ఇంజేటి ఇస్సాకు (49) వ్యవసాయ కూలీలు. గురువారం రాత్రి సరదగా తణుకు పయనమయ్యారు. ఖండవల్లి నుంచి తణుకు మోటారు సైకిల్‌పై వెళ్తుండగా అదే సమయంలో రావుల పాలెం నుంచి తణుకు వెళ్తున్న ఇన్నోవా కారు వేగంగా వచ్చి వీరిని ఢీకొంది. దీంతో పోసియ్య, ఇస్సాకు అక్కడికక్కడే మృతిచెందారు. వెంకటేశ్వరరావు తీవ్ర గాయపడగా తణుకు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

కొబ్బరి చెట్టును ఢీకొన్న ఆటో
వ్యక్తి మృతి

రాయవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలోని బుట్టాయపేట రహదారిలో ఆటో కొబ్బరి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. రాయవరం ఎస్ఐ. డి. సరేష్‌బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంటూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల రాంబాబు(57) విజయదశమిని పురస్కరించుకుని చెల్లూరు శివారు బుటాయిపేటలో బంధువుల ఇంటి వద్ద భవానీ మాలధారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వెళ్లాడు. అక్కడ నుంచి ఆటోలో తిరిగి వస్తున్న సమయంలో గురువారం సాయంత్రం బుట్టాయి పేట రహదారి చెంతనే ఉన్న కొబ్బరి చెట్టును ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో రాంబాబుకు గాయాలయ్యాయి. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాంబాబుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ ఆటో ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారి పడి వృద్ధుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న తుని రైల్వే పోలీసులు

తుని రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారి పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సుమారు 78 ఏళ్ల వృద్ధుడు కుటుంబసభ్యులతో ప్రయాణం చేస్తూ మార్గమధ్యలో హంసవరం రైల్వేస్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తూ జారి పడి అక్కడికక్కడే మృతిచెందాడు. బంధువులు టోల్‌ఫ్రీకి ఫోన్ చేయగా జీఆర్పీ పోలీసులు వివరాలు తెలియపరిచారు. దీంతో బంధువులు తుని రైల్వే పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నిర్ధారించడంతో పంచనామాల అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించినట్టు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి...

రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్నవరం రైల్వేస్టేషన్‌లో జరిగింది. గురువారం జరిగిన ఈ ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి వివరాలు వెల్లడించారు. 35 ఏళ్ల వ్యక్తి మరణించాడని, మృతికి గల కారణాలు తెలియరాలేదన్నారు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు లేవని తుని జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రావు తెలిపారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే తుని రైల్వే పోలీస్‌స్టేషన్‌లో కానీ 94906 19020 నెంబర్‌ను కానీ సంప్రదించాలని ఆయన కోరారు.

సామర్లకోటలో...

సామర్లకోట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వే స్టేషన్ ఆవరణలో మొదటి ప్లాట్‌ఫాం పట్టాలు దాటుతున్న వ్యక్తిని గుంటూరు నుంచి విశాఖ వైపు వెళ్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతిచెందాడు. సింహాద్రి ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్, ట్రైన్‌మేనేజరులు స్టేషన్ సూపరింటెండెంట్‌కు అందించిన సమాచారంతో రైల్వే ఎస్ఐ, ఆర్పీఎఫ్ ఎస్ఐలు సంఘటనా స్థలికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. రైలు ఢీకొనడంతో మృత దేహం 2ముక్కలుగా విడిపోయినట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని గుర్తించేందుకు పోలీసులకు ఏ వివరాలు లభ్యం కాకాపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆధునికీకరణకు రూ.3 వేల కోట్ల కేటాయింపు అడిగా : మంత్రి నిమ్మల



రాజోలులో శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే దేవ

మలికిపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గోదావరి జిల్లాలో పేరుకుపోయిన పనులను పూర్తి చేయడానికి రూ.2వేల నుంచి రూ.3వేల కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం కేశనపల్లిలో శంకర గుప్తం డ్రైయిన్ పరీవాహక ప్రాంతంలో చనిపోయిన కొబ్బరి చెట్లను గురువారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల విధ్వంసంతో కాల్వలు, డ్రెయిన్లు పాడైపోయాయని, ముందు చూపుతో వ్యవహరించకపోతే కాటన్ దొరకు ముందు ఈ ప్రాంత పరిస్థితులు ఎలా ఉండేవో అదే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారన్నారు. 1990లో ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఉండగా కాల్వలు, డ్రెయిన్లు ఆధునికీకరించారని, మళ్లీ లేదన్నారు. 34 నియోజకవర్గాల పరిధిలో ఈ పనులు చేపట్టడానికి సర్వే చేయడం కోసం అధికారులు రూ.15 కోట్లు అంచనా వేశారని, ఆ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడానికి రూ.15 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఆధునికీకరణతోనే 34 నియోజకవర్గాల పరిధిలోని కాల్వలు, డ్రెయిన్లు ప్రక్షాళన జరుగుతుందన్నారు. కేశనపల్లి పంటకాల్వ పనులపై కూడా దృష్టి పెడతానన్నారు. గతంలో సస్యశ్యామలంగా ఉండే గోదావరి జిల్లాల కంటే మెట్ట ప్రాంతాల్లో రైతుల పరిస్థితి నేడు చాలా బాగుందన్నారు. ఆధునికీకరణ జరిగితే రైతులు పరిస్థితి మెరుగవుతుందని ఆయన చెప్పారు.

రాతి కట్టుబడికి మంత్రి నిమ్మల శంకుస్థాపన

రాజోలు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రాజోలులో వశిష్ఠ గోదావరి నది ఏటిగట్టును పటిష్టం చేసేందుకు ఒక కిలోమీటరున్నర వరకు రూ.25.10 కోట్లతో రాతి కట్టుబడికి మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాజోలు ఏటిగట్టు రక్షణ గోడకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఇటుక తీసి ఇటుక పెట్టిన పాపాన పోలేదని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు చేపట్టారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ అహర్నిశలు పనిచేస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క నీటి ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చొరవతో మరిన్ని అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేపడతానని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చిట్టచివరి ప్రాంతం రాజోలు నియోజకవర్గమని, వశిష్ఠ గోదావరి ఇక్కడ బంగాళాఖాతంలో కలుస్తుందని తెలిపారు. వరదల సమయంలో అనేక ఇబ్బందులు ఇక్కడి ప్రజలు పడుతున్నారని, ఒకటిన్నర కిలోమీటరు రాతి కట్టుబడి గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాజోలులో రూ.7 కోట్లతో ఏటిగట్టును ఎత్తుచేసే ప్రతిపాదన కూడా మంత్రి నిమ్మల అంగీకారం తెలపడం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమలాపురం ఆర్డీవో కె.మాధవి, అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె.నరసింహమూర్తి, సీఈ కె.శేషుబాబు, ఎస్ఈ కె.గోపీనాథ్, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు టీడీపీ ఇన్‌చార్జి గొల్లపల్లి అమూల్య, రాజోలు ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, ఎంపీపీ కడలి శ్రీదుర్గ, చాగంటి స్వామి, గుబ్బల ఫణికుమార్, బందెల పద్మ, మంగెన భూదేవి, మోకా పార్వతి పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత





ప్రదర్శనలో దుస్తులను తిలిస్తున్న పీడీజే సునీత, బహుతులు అందజేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గాంధీజీ అడుగుజాడల్లో మనం నడవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. గురువారం గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో సూపరింటెండెంట్ రాహుల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సునీత హాజరయ్యారు. గాంధీ ఆదర్శాలు, భావాలను ఖైదీలకు వివరించారు. ఖైదీల సాధికారత కోసం ఉపాధి కల్పనా కోర్సులు, విద్య, ఆరోగ్య సేవలు, న్యాయ విజ్ఞానం, న్యాయ సహాయం, హక్కులు తెలియజేయడంలో జైలు అధికారులు మరింత మెరుగైన చొరవ చూపాలని సూచించారు. మహిళా ప్రత్యేక కారాగారంలో సూపరింటెండెంట్ వసంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలకు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ ఇంచార్జి కార్యదర్శి బి.పద్మ ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు కారాగారాల్లో ఖైదీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గాంధీ జయంతి సందర్భంగా వివిధ పోటీల్లోని విజేతలకు పీడీజే సునీత, డీఎల్ఎస్ఏ ఇంచార్జి కార్యదర్శి పద్మ బహుమతులను అందజేశారు.

సమస్యల పరిష్కారానికి 7న ఫ్యాప్టో పోరుబాట

ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ సాయిశ్రీనివాస్



అమలాపురంలో ఫ్యాప్టో పోరుబాట ప్లకార్డులతో నిరసనలో రాష్ట్ర చైర్మన్ సాయిశ్రీనివాస్

అమలాపురం టౌన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల విడుదలపై ఏ చర్యలు చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 7న విజయవాడలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరుబాట నిరసన కార్యక్రమం చేపట్టినట్టు రాష్ట్ర చైర్మన్ లంకపల్లి సాయిశ్రీనివాస్ పేర్కొన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన మహాధర్నాలో భాగంగా సన్నాహక సమావేశం ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎంటీవీఎస్ సుబ్బారావు అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎస్టీయూ విద్యా భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగాహాజరైన ఫ్యాప్టో చైర్మన్, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు లంకలపల్లి సాయిశ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్నా విద్యా పరమైన, ఆర్థిక పరమైన సమస్యలకు పరిష్కారం చూపలేదన్నారు. 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. మధ్యంతర భృతి ప్రకటించకపోగా కనీసం డీఏ బకాయిలు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంవెట్టి దొరబాబు, సంఘ సభ్యులు మోకా ప్రకాష్, రాయుడు ఉదయభాస్కర్, నాగిరెడ్డి శివప్రసాద్, పెంకే వెంకటేశ్వరరావు, సరిదే సత్యపల్లంరాజు, షబ్బీర్ హుస్సేన్, గుత్తాల వెంకటేశ్వరరావు, బొంతు వీవీ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. పోరుబాటను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు.

స్ఫూర్తి ప్రదాత 'ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్'



సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి

తణుకు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో కర్మాగారాన్ని స్థాపించి అనేకమందికి ఉపాధి కల్పించిన డాక్టర్ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి అన్నారు. తణుకు ఆంధ్రా షుగర్స్ కాలనీలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం యువత సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ, వారసత్వ విద్యలను, కళలను పెంచుకోవాలని సూచించారు. యోగా, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలను అందిపుచ్చుకోవాలన్నారు. కుటుంబ విలువల తగ్గిపోతున్న తరుణంలో సంస్థ ఉద్యోగులు అంతా ఒక కుటుంబంలా వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రా షుగర్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య మాట్లాడుతూ షుగర్స్ 500 టన్నుల సామర్థ్యంతో ప్రారంభమై పదివేల టన్నుల సామర్థ్యం వరకు పురోగమించిందన్నారు. అనంతరం పలు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రవచన రత్నాకర ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణ ప్రసంగించారు. సంస్థ ఉద్యోగులు విశ్వనాథకుమార్, సాంబశివరావు, శ్రీనివాసు పాల్గొన్నారు.

వ్యక్తి ఛాతి నుంచి బుల్లెట్ తొలగింపు

జీజీహెచ్ (కాకినాడ), అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి ఛాతిలోకి చొచ్చుకుపోయిన బుల్లెట్‌ను కాకినాడ జీజీహెచ్ సర్జరీ వైద్యులు తొలగించి పునర్జన్మను ప్రసాధించి విజయవంతమయ్యారు. వివరాలిలా ఉన్నాయి. ఏఎస్ఆర్ జిల్లా గంగవరం మండలం చిన్నగార్లపాడుకు చెందిన 31 ఏళ్ల వ్యక్తి గత నెల 25న కోతులను బెదిరించే క్రమంలో నాటు తుపాకీని పేల్చగా ప్రమాదవశాత్తు తుపాకీలోని బుల్లెట్ అతడి ఎడమ ఛాతిలో నుంచి ఊపిరితిత్తులోనికి చొచ్చుకుపోయింది. స్థానికులు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం బాధితుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నందున మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అదేరోజు రాత్రి ప్రాణాపాయంలో ఉన్న బాధితుడికి సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్, డాక్టర్ కిరణ్, డాక్టర్ రవి కిరణ్ బృందం శస్త్ర చికిత్స నిర్వహించి చాకచక్యంగా బుల్లెట్‌ను తొలగించారు. బాధితుడు ప్రాణాపాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు. వైద్య బృందాన్ని ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి అభినందించారు.

జీఎస్టీపై అవగాహన సదస్సు
అంతర్వేది, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మోరి జిల్లాపరిషత్ పాఠశాలలో విద్య, సూపర్‌జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు ఎంఈవోలు డి.కిశోర్‌కుమార్, ఎం.వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్‌కృష్ణ, మేరీ సరోజిని, రాంబాబు, నాగరాజు, సిబ్బంది శ్రీనివాస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న అన్నదాన పథకానికి విరాళం
ఆత్రేయపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపడుతున్న నిత్యాన్నదాన పథకానికి పి.గన్నవరం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన నార్ని సత్యనారాయణ-ఈశ్వరి దంపతులు రూ.1,11, 116 విరాళం సమర్పించారు. దాతలకు ఈవో స్వామివారి చిత్రపటం అందజేశారు.

వైభవంగా విజయదశమి వేడుకలు

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు






అంతర్వేది పల్లిపాలెంలో తెప్పోత్సవంలో ఊరేగుతున్న అమ్మవారు, అంబాజీపేట, ఉప్పలగుప్తం, పి.గన్నవరం మండలాల్లో అమ్మవార్లు

అమలాపురం రూరల్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా ఈదరపల్లి వంతెన వద్దనున్న దుర్గాభవానీ అమ్మవారిని శుక్రవారం వారాహీదేవిగా విశేష అలంకారం జరిపించారు. అమలాపురం శ్రీదేవి మార్కెట్ సెంటర్‌లోని శ్రీదేవి అమ్మవారు భక్తులకు మంగళగౌరీ దేవిగా దర్శనమిచ్చారు. అమలాపురం పట్టణ పరిసర గ్రామాల్లో దుర్గమ్మ ఆలయాల వద్ద అఖండ అన్నసమారాధనలు నిర్వహించారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీకల్యాణదుర్గమ్మ ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, చింతలపాటి శ్రీనివాసరాజు-ప్రసన్న దంపతులు, పీవీ నరసింహరాజు, ర్యాలి వెంకట్రావు, బుజ్జి సోదరులు, పొత్తూరి సత్యనారాయణరాజు (రాజన్‌రాజు)-వరలక్ష్మి దంపతులు తదితరులు అఖండ అన్నసమారాధనకు సహాయం అందించారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవార్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. పిగన్నవరం శివారు తాటికాయవారిపాలెంలో శ్రీకనకదుర్గమ్మ అమ్మవార్ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అధికసంఖ్యలో మహిళలు పాల్గొని కుంకమ పూజలు నిర్వహించారు. సాయంత్రం జమిచెట్టు వద్ద శమీ పూజ నిర్వహించారు. అనంతరం హంస వాహనంపై అమ్మవార్ని పుర వీధుల్లో ఊరేగించారు. ఈసందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. గంటిపెదపూడి మసేనమ్మ అమ్మవారి ఆలయం వద్ద, మానేపల్లి, మొండెపులంక, లంకల గన్నవరం, ముంగండ, నరేంద్రపురం, కుందాలపల్లి తదితర గ్రామాల్లో అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): బోడసకుర్రు, మొగళ్లమూరి, గోడితిప్ప కొత్త కాలనీల్లో దసరా ఊరేగింపులు జరిగాయి. బోడసకుర్రులో 21వాహనాలతో భారీగా ఊరేగింపు జరిగింది. పోలీసు బందోబస్తు నడుమ ఊరేగింపులు నిర్వహించారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): యానాంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. యానాంలోని ఆలయాల్లో అమ్మవార్లు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గిరియంపేట రోడ్డులోని పాలకనదుర్గమ్మ ఆలయంలో ఆలయ అర్చకులు రాయప్రోలు కామేశ్వరశర్మ, రాముల ఆద్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అకంకించి విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శమీపూజ (జమ్మిచెట్టుపూజ), భక్తి గీతాలాపన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి నిర్వహించిన అగ్నిగుండంలో భవానీ భక్తులు, యానాం, పరిసర ప్రాంతాల భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యానాం త్యాగరాజవీధిలోని లలితాదేవి ఆలయంలో, గోపాల్‌నగర్‌లోని శారదాదేవి ఆలయంలో, శివాలయం ప్రాంగణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో అమ్మవార్లు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మి, తనయుడు రఘువంశీ, కోడలు అనుపమ, మనవరాలు జూనైరాలు అమ్మవార్లను దర్శించి విశేష పూజలు నిర్వహించారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): విజయదశమి పురస్కరించుకుని సఖినేటిపల్లి మండలంలోని అమ్మవారి ఆలయాల వద్ద ప్రతీ రోజు కుంకుమ పూజలు నిర్వహించారు. అంతర్వేది పల్లిపాలెంలో అమ్మవారి తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. అంతర్వేది భవానీ సైకిల్‌షాపు సెంటర్, దిండకొడప, సఖినేటిపల్లి, రామేశ్వరం, సఖినేటిపల్లిలంక, కేశవదాసుపాలెం శ్రీరామకృష్ణ ఆశ్రమంలో శక్తి వేషాలతో చిన్నారులు అలరించారు. ఆలయాల వద్ద భజనా కాలక్షేపాలు, కోలాటాలు నిర్వహించారు. అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాజ్యలక్ష్మి అమ్మవారు, అశ్వరూడాంబిక ఆలయాల వద్ద ప్రత్యేక పూజలుచేసి క్షేత్రా పాలకుడు నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ అధికారులు పట్టువస్త్రాలు సమర్పించి జమ్మిచెట్టు వద్ద శమీ పూజ నిర్వహించారు. అనంతరం గజవాహనంపై గ్రామోత్సవం జరిగిందని ఆలయ సహాయ కమిషనర్ ఎంకేటీఎన్వీ ప్రసాద్ తెలిపారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా పలు ఆలయాల వద్ద అన్నసమారాధాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లను పుర వీధుల్లో ఊరేగించారు. మాచవరం, అంబాజీపేట, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, ముక్కామల, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, ఇసుకపూడి, ముక్కామల, మొసలపల్లి, చిరతపూడి గ్రామాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంబాజీపేటలో వాసవీమాత, కనకదురమ్మ అమ్మవార్లను అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు దర్శించుకున్నారు. స్థానిక బస్టాండ్ వద్ద వేంచేసియున్న శ్రీవాసవీకన్యాకపరమేశ్వరి అమ్మవార్ని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వైభవంగా ఊరేగించారు. తొలుత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఊరేగించారు. ఈఉత్సవంలో ఏర్పాటు చేసిన కళాకారుల వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): ఎస్.యానాంలో పునర్నిర్మించిన కనకదుర్గ ఆలయంలో దసరా వేడుకలు జరిగాయి. రూ.3లక్షల నగదుతో అమ్మవారిని అలంకరించారు. పలచోళ్ళ గోపి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అన్నసమారాధన జరిగింది. ఉప్పలగుప్తం నీటి పంపిణీ సంఘం చైర్మన్ దంగేటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. గొల్లవిల్లి సెంటర్‌లో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగింది. ట్రాన్స్‌కో ఈఈ కె.రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లవిల్లి ఎన్టీఆర్ కాలనీలో కనకదుర్గ లడ్డూను వేలం వేశారు. పురోహితుడు శంభాని శివ రూ.16వేలకు లడ్డూ సొంతం చేసుకున్నారు. సింగరాయపాలెం, గొల్లవిల్లి, ఎస్,యానాం, కూనవరం, సన్నవిల్లి తదితర గ్రామాల్లో దశమి ఊరేగింపులు గురువారంనిర్వహించారు.

రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి



అంబాజీపేటలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి

అంబాజీపేట, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని రహదారులను నిర్మించేందుకు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం పరిధి శ్రీనివాసనగర్ నుంచి పోతాయిలంక ప్రధాన రహదారి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిదులు రూ.1.10కోట్లతో నిర్మించే బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారిసుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ అరిగెలసూరిబాబు, నాయకులు కొర్లపాటి గోపి, ఛైపాల తాతాజీ, శీలం మోహనరావు, దొమ్మేటి సాయికృష్ణ, గుడాల ఫణి, అరిగెల బలరామమూర్తి, మేడిద శ్రీను, దొమ్మేటి రామారావు, శ్యామ్, రవణం రాము, కొప్పినీడి ఈశ్వరరావు, మట్టపర్తి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

అధ్వానంగా మంచినీటి చెరువులు



మంచినీటి చెరువులను పరిశీలిస్తున్న మల్లాడి

-అధికారులతో కలిసి పరిశీలించిన మల్లాడి

యానాం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): యానాం శివారు దరియాలతిప్ప గ్రామపరిధిలోని మంచినీటి చెరువులు మొక్కలు, గడ్డి అధికంగా పెరిగిపోయి అధ్వానంగా తయారైంది. సమస్యను గ్రామస్తులు ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిది మల్లాడి కృష్ణారావు దృష్టికితీసుకువచ్చారు. దీంతో అధికారులు, గ్రామస్తులతో కలిసి మల్లాడి చెరువును పరిశీలించారు. పుదుచ్చేరిలోని ఉన్న ప్రజాపనుల శాఖ సీఈతో మల్లాడి ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను వివరించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. గోదావరి ప్రవాహం అధికంగా ఉండటంతో దరియాలతిప్ప పరిసర ప్రాంతాల్లో పంట భూములు మునిగిపోయాయి. పంట కాలువల కల్వర్టులు సరిగా పనిచేయకపోవడంతో కాల్వల ద్వారా నీరు పొలాల్లోకి ప్రవేశించి పండిన పంట ముంపునకు గురైన పరిస్థితిని రైతులు మల్లాడి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులతో సమీక్షించారు. మల్లాడి వెంట నాయకులు పెండెం సూర్యప్రకాష్, గిడ్ల చంద్రరావు, స్థానిక గ్రామప్రతినిధులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థినులకు సత్కారం



ముమ్మిడివరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అయినాపురంలో డీఎస్సీలో ఉద్యోగం సాధించిన పోలిశెట్టి సాయిలక్ష్మి, దూనబోయిన సింధుప్రియ, కొవ్వూరి అరుణావతిలను మోకా చంద్రయ్య మెమోరియల్ సంస్థ ఫౌండర్, ఛైర్మన్ మోకా రామారావు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన యిందుకూరి పాండురంగరాజు, చిక్కాల అంజిబాబు, మట్ట సత్తిబాబులతో పాటు అభ్యర్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేశంశెట్టి లక్ష్మీనారాయణకు సన్మానం



లక్ష్మీనారాయణ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, ఆముడా చైర్మన్ స్వామినాయుడు తదితరులు

ఉప్పలగుప్తం,అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్, అంబేడ్కర్ కోనసీమ జిల్లారైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో భీమనపల్లిలోని ఆయన స్వగృహానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేసి, బాణసంచా కాల్చి అభిమాన నాయకుని జన్మదినాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ గంటి హరీష్‌మాధుర్ కేక్ కట్ చేసి లక్ష్మీనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీనారాయణ దంపతులను ఎమ్మెల్యే ఆనందరావు నూతన వస్త్రాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గొలకోటి చిన్నా, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు, ఏఎంసీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, సర్పంచ్‌లు నల్లా బాబండి, చిక్కం పెదబాబు, పెయ్యల రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ కోలపల్లి గోపి, సొసైటీ చైర్మన్లు చిక్కం ఉమేష్, ఆకేటి పెద్ద, ఈదరపల్లి శ్రీనివాసరాజు, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి భారతి, టీడీపీ రాష్ట్ర యువత కార్యదర్శి చెరుకూరి సాయిరాం, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షుడు మట్ట మహాలక్ష్మీప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టరుపై దాడి.. కేసు నమోదు
అమలాపురం టౌన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు విషయంలో బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఒక కాంట్రాక్టరు అనుచరులే మరో కాంట్రాక్టరుపై అమలాపురం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోనే దాడి చేసిన ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పట్టణ సీఐ పి.వీరబాబు శుక్రవారం విలేకరులకు తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్టరు కడలి వెంకటేశ్వరరావుపై మరో కాంట్రాక్టరు రాఘవ అనుచరులు కత్తితో తలపై దాడిచేసి గాయపరిచినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడ్డ వెంకటేశ్వరరావును ఏరియా ఆసుపత్రికి తరలించారు. పురపాలక సంఘంలో కాంట్రాక్టరుగా పనిచేసిన రాఘవకు రూ.20లక్షలు బిల్లులు మంజూరయ్యాయి. ఆ వ్యవహారంపై వెంకటేశ్వరరావు సహచర కాంట్రాక్టర్లతో కలిసి కమిషనర్ వి. నిర్మల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో రాఘవ ఫోన్‌చేసి వెంకటేశ్వరరావును బెదిరించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణ సీఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తగ్గుతున్న గోదావరి.. లంక గ్రామాల్లో పడవలపై ప్రయాణం



మానేపల్లి శివారు శివాయిలంకలో రాకపోకల కోసం ఏర్పాటుచేసిన ట్రాక్టర్

పి.గన్నవరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): గోదావరి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్నిరోజులుగా గోదావరి వరద తగ్గుతూ పెరుగుతూ లంక గ్రామాల ప్రజలను నానా అవస్థలకు గురిచేస్తోంది. చాకలిపాలెం వద్ద కనకాయిలంక కాజ్వేపై వరదనీరు పోటెత్తడంతో ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. మానేపల్లి శివారు శివాయిలంక గ్రామానికి వెళ్లే రహదారి నీటమునగడంతో రాకపోకల కోసం అధికారులు ట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారు. గంటిపెదపూడి శివారు మూడు గ్రామాలు, ఊడిమూడి శివారు ఒక్కగ్రామంతో పాటు పశ్చిమగోదావరి జిల్లా అనగారిలంక, పెదమల్లంక, అయోధ్యలంక తదితర లంక గ్రామాల ప్రజలు నాటుపడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

'దళితులపై జరుగుతున్న దాడులకు బాధ్యత వహించాలి'
రాజోలు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని దళిత చైతన్యవేదిక అధ్యక్షుడు లిఖితపూడి బుజ్జి అన్నారు. తాటిపాకలో దళిత చైతన్యవేదిక మండలాధ్యక్షుడు మందపాటి మధు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దళితులపై జరుగుతున్న దాడులపై కఠినచర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల దళితులపై దాడులు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత చైతన్యవేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకపాటి శ్రీధర్, రాష్ట్ర కోఆర్డినేటర్ చింతా శ్రీనివాస్, బొడ్డపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం
ముమ్మిడివరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లిపాలెం సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి జీఆర్కే బాలకృష్ణ (జమి) శుక్రవారం ప్రారంభించారు. మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కృషి చేయాలని వారు అన్నారు. గోదశి పుండరీష్, దూడల స్వామినాయుడు, కర్రా దుర్గాప్రసాద్, మద్దింశెట్టి పురుషోత్తం, మోకా బాలప్రసాద్, అత్తిలి లబాబూరాబు, బద్రి రమా, లంకలపల్లి రాణి, రంబాల రమేష్, నూకల దుర్గ, పుణ్యమంతుల సూరిబాబు, నూకల మూర్తి, ఉంద్రు సత్తియ్య, నరహరశెట్టి రాంబాబు, చవటపల్లి మణికుమార్, సూరంపూడి కుమార్, పెన్నాడ శివ, విత్తనాల అర్జున్, యలమంచిలి బాలరాజు, గుద్దటి విజయ్, గాలిదేవర బుల్లి, వంగా సీతారామ్, విళ్ల వీరా, పుణ్యమంతుల సూరిబాబు, సంగాని ధర్మారావు, కడలి నాగేశ్వరరావు, మల్లిపూడి రాజా పాల్గొన్నారు.

బుద్ధవిహార్‌లో అశోక విజయదశమి పూజలు
అమలాపురం టౌన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో అశోక విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుద్ధ విహార్ వ్యవస్థాపకుడు. మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. త్రిరత్న బుద్ధవిహార్ చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు, సెక్రటరీ జనరల్ డీబీ లోక్, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కాశి రామ్‌బోధి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, కోడూరి రామూర్తి, దోనిపాటి నాగేశ్వరరావు, జోగి అర్జునరావు, చిలకపాటి సాంబశివరావు, జల్లి రంగారావు, గోసంగి ఆనందరావు పాల్గొన్నారు.

బాలికా దినోత్సవం సందర్భంగా పోటీలు
ముమ్మిడివరం, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవ్ ద గర్ల్ ఛైల్డ్ అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా పేర్కొన్నారు. ఈపోటీలు మూడుస్థాయిల్లో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పాఠశాల స్థాయిలో ఈనెల4న, మండల స్థాయిలో 6న, జిల్లాస్థాయిలో 7న నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహించి, ఆ పోటీల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారులకు జిల్లా ఉప విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమానికి సంబంధించి ఏమైనాసందేశాలుంటే జిల్లా సైన్స్‌అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఫోన్ నంబరు 9640188525ను సంప్రదించాలన్నారు.

భూములు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలి
అల్లవరం, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): రైతులు తమ భూములను ఆన్‌లైన్ విధానంలో సర్వేతో అప్‌డేట్ చేసుకోవాలని తహశీల్దార్ వీవీఎల్ నరసింహారావు అన్నారు. రెల్లుగడ్డ, తాడికోన గ్రామాల్లో సర్పంచ్‌లు నడింపల్లి వాసురాజు, సాధనాల సూర్యవెంకటనాగమణిల అధ్యక్షతన రైతులతో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. మూడో దశ రీసర్వేపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ అడపా సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాధనాల నాగబాబు, సర్వేయర్ కృష్ణకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్స్ రాజోలు తాలూకా అధ్యక్షుడిగా కల్వకొలను



రాజోలు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రాజోలు తాలూకా రైస్‌మిల్లర్స్ నూతన అధ్యక్షుడిగా రాజోలు మండలం చింతలపల్లికి చెందిన కల్వకొలను ఏడుకొండలు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాసరావును గౌరవాధ్యక్షుడు పిప్పళ్ల రాము, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాబి, కోనసీమ జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, యిండిగెల బుజ్జి, దివి శ్రీనివాస్, ముప్పర్తి విక్రమ్, కొమ్ముల మాచరరావు, వైఎస్ఎన్, బాజీసీ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం
అంతర్వేది, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి గ్రామం లాక్‌పేటకు చెందిన పాస్టర్ నల్లి కిషన్‌కింగ్ (కరాటే శ్రీను) లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. గల్ఫ్ గృహకార్మికుల హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు శుక్రవారం రూ.13వేలు అందించారు. కార్యక్రమంలో రాపాక చిన్నీ, నల్లి ప్రసాదరావు, పాలపర్తి శేఖర్, కంకిపాటి ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఐ ఆవిర్భావ దినోత్సవం
ముమ్మిడివరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): భారత రిపబ్లికన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ముమ్మిడివరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ కన్వెన్షన్ హాలులో రాష్ట్ర కార్యదర్శి దడాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మాజీ ఎమ్మెల్యే బీవీ రమణయ్య చిత్రపటాలకు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. తొలుత ఆర్పీఐ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం రుషి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మైనార్టీహక్కుల రక్షణ కోసమే రిపబ్లికన్ పార్టీ లక్ష్యమన్నారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బళ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆర్పీఐ జిల్లా కన్వీనర్‌గా చీకురుమెల్లి శ్రీనివాస్‌ను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు. కార్యక్రమంలో పంతగడ నరసింహమూర్తి, చీకురుమెల్లి శ్రీనివాస్, మోకా కృష్ణమూర్తి, జనిపల్లి సత్యనారాయణ, బుడితి నాగేశ్వరరావు, కాశి మురళీ, ఎన్.అబ్బులు, మోర్త ధనకాసులు, వాకపల్లి వెంకటరత్నం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం
మామిడికుదురు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు. శనివారం ఉదయం 9నుంచి 2గంటల వరకు 132 కేవీ సబ్‌స్టేషన్ రాజోలులో మెయింటెన్స్ పనులు, కొత్త 33 కేవీ బ్రేకర్ పనుల కోసం మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు, మామిడికుదురు, పి.గన్నవరం మండలాలకు సరఫరా ఉండదన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు చర్యలు
యానాం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): యానాం జాతీయ రహదారి సుంకరపాలెం బైపాస్ జంక్షన్ వద్ద టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.టి.రామారావు, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కోన ప్రభాకారరావు విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. రీజెన్సీ పరిశ్రమ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీఎన్ నాయుడు ఈఅంశంపై ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుతో శుక్రవారం చర్చించారు. రీజెన్సీ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో యానాం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు పాల్గొన్నారు.

రీసర్వేతో అనేక ప్రయోజనాలు
మామిడికుదురు, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నిర్వహిస్తున్న రీసర్వ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తహశీల్దార్ సునీల్‌కుమార్ తెలియచేశారు. మామిడికుదురు, లూటుకుర్రు గ్రామాల్లో శుక్రవారం రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. మామిడికుదురు పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ పాల్గొని రీసర్వే వల్ల రెవెన్యూ సిబ్బంది యజమానుల భూములను సర్వేచేసి వారికి అప్పగిస్తారన్నారు. సర్పంచ్‌లు గౌస్ మొహిద్దీన్, అడబాల తాతకాపు, సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ కె.శరణ్య, ఆర్ఐ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి డి.కృష్ణాజీ పాల్గొన్నారు.

7న జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి
రాజోలు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఈనెల7న జరిగే జరిగే ఫ్యాప్టో మహాధర్నాను విజయవంతం చేయాలని రాజోలు తాలూకా ఫ్యాప్టో ఇన్‌చార్జి ఆర్ఆర్కే ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కేశవరావు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రాజోలు మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం తాలూకాస్థాయి సమావేశం నిర్వహించారు. ఏకీకృత సర్వీసు సమస్యలను పరిష్కరించాలని, పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటుచేసి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె.రాజబాబు, సత్యనారాయణస్వామి, గోపీరాజ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



అంబాజీపేటలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ నాయకులు

అంబాజీపేట, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మా గాంధీ బాటలో ప్రతీ ఒక్కరూ పయనించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. ఇరుసుమండ, గంగలకుర్రు, అగ్రహారం, మండలంలోని గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గాంధీజీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కిశెట్టి నాగమణి, సొసైటీ చైర్‌పర్సన్ సుంకర గణపతిరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు, కొర్లపాటి గోపి, అక్కిశెట్టి పెద్ద పంచాయతీ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా లంకలగన్నవరంలో ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ, లాల్‌బహదూర్ చిత్రపటాలకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షుడు వంకాయల బాలయ్య, గనిశెట్టి ఈశ్వర్, వేమన రామకృష్ణ, కొపనాతి సీతారామస్వామి, గూటం రత్నంరాజు, పైడి బుజ్జి, పిల్లి శివయ్య, నల్లా పెద్దకాపు, లంకే సుబ్బు, వేమన గంగాధర్, అనిశెట్టి నరేష్, గుడాల పండు, కొడమంచిలి సూరిబాబు, కె.శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. కొమరగిరిపట్నంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీవిగ్రహానికి నివాళులర్పించారు.ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు గమిడి సూరిబాబు, మోటమర్రి వెంకటరమణ, బొర్రా ఈశ్వరరావు, గ్రంధి వీరబాబు, కేదారశెట్టి పురుషోత్తం, మన్యం సూరిబాబు, ఉద్దగిరి బాబి, మోటమర్రి సుబ్రహ్మణ్యం, పసలపూడి వినయ్, కంచర్ల నారాయణరావు పాల్గొన్నారు.

మూడో దశ రీసర్వే ప్రారంభం: ఆర్డీవో
పి.గన్నవరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్ పరిధిలో మూడో దశ రీసర్వే ప్రారంభమైనట్టు కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అయినవిల్లి మండలం కొండుకుదురు, క్రాప, కె.జగన్నాధపురం, చింతనలంక, అంబాజీపేట మండలం చిరతపూడి, కె.పెదపూడి, పి.గన్నవరం మండలం ముంగడపాలెం, కె.ముంజవరం, కఠారిలంక, మొండెపులంక గ్రామాల్లో రీసర్వే ప్రారంభించామన్నారు. ఈగ్రామాల్లో రీసర్వే 175 రోజుల్లో పూర్తవుతుందన్నారు. ఈగ్రామాల్లో భూముల వివరాలు, హద్దులు, యాజమానుల సమాచారం ఆధునిక సాంకేతికతతో సర్వే చేస్తామన్నారు. రీసర్వే ఈఏడాది డిసెంబరు 16తో ముగిస్తుందని, సర్వే పూర్తి తుదిజాబితా 2026 మార్చి26న ప్రకటిస్తామని ఆర్డీవో వివరించారు.

రంగా విగ్రహావిష్కరణ
పి.గన్నవరం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): రాజులపాలెం శివారు అయినాలవారిపాలెంలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని గురువారం టీడీపీ రాష్ట్ర నాయకుడు గంధం పల్లంరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, నీటిపారుదల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ, అడ్డగళ్ళ వెంకట సాయిరాం, ఆదిమూలం సూరయ్యకాపు, కె.సత్యనారాయణరాజు, నక్కా వీర వెంకట సత్యనారాయణ, గుత్తుల చంటి, ఈతకోట రాధాకృష్ణ, బొమ్మిరెడ్డి చినబాబు, పేరిచర్ల కృష్ణంరాజు, కోలాటి నాగప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలకు మొక్కల వితరణ
అయినవిల్లి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఆఫ్ బరోడా అమలాపురం శాఖ ఆర్థిక సహకారంతో సమకూర్చిన రూ.10వేలు విలువైన పూల మొక్కలను ముక్తేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలకు శుక్రవారం అందజేశారు. బ్రాంచి మేనేజర్, సిబ్బందికి పాఠశాల హెచ్‌ఎం నిమ్మకాయల గణేశ్వరరావు, మోడల్ ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం నేరేడుమిల్లి సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ యడ్ల లక్ష్మి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


నూతన వధూవరులకు త్రుటిలో తప్పిన ప్రమాదం



విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

అంతర్వేది, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకుని తిరిగి వెళ్తున్న నూతన వధూవరుల కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. బుధవారం రాత్రి వివాహమై పలు ఆలయాలను సందర్శించి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నూతన జంట తిరిగి వెళ్తున్నప్పుడు ఈప్రమాదం చోటు చేసుకోవడంపై తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కారులు నలుగురు ప్రయాణిస్తుండగా ఎవరికీ ఏమీ జరగకుండా అందరూ క్షేమంగా ప్రమాదం నుంచి బయట పడ్డారు.

సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా బాలకృష్ణ



ముమ్మిడివరం, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యునిగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పితాని బాలకృష్ణ నియమితులయ్యారు. వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ అధికార ప్రతినిధి కాశి బాలమునికుమారి నియమితులయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి వారికి ఉత్తర్వులందాయి.

సౌత్ ఏషియన్ బాక్సింగ్ పోటీలకు యోగితాకుమారి



మామిడికుదురు, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): గెద్దాడ గ్రామానికి చెందిన చిట్టూరి యోగితాకుమారి సౌత్ ఏషియన్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్టు బాక్సింగ్ కోచ్ సీహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో గత నెల 25నుంచి 27వరకు జరిగిన జాతీయ బాక్సింగ్ పోటీల్లో యోగితాకుమారి బంగారు పతకం సాధించి సౌత్ ఏషియన్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైందన్నారు. ఆమెను పలువురు అభినందించారు.

మండపేట

టీచర్లుగా ఎంపికైన వారికి సత్కారం

మండపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక మార్పు లు తీసుకురావటంలో మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమ మని పలువురు కూటమి నాయకులు అన్నారు. డీఎస్సీ ద్వారా ఏడిదకు చెందిన ఏడుగురు ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం గర్వంగా ఉందని వారు అన్నారు. ఏడిద పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం నేతృత్వంలో కూ టమి నాయకులు నూతనంగా ఎంపికైన ఉపా ధ్యాయులు ఖండవల్లి చరత్ చంద్ర, బొమ్మాలి రాంబాబు, వేల్పూరి సత్యలక్ష్మీ, పైడి మళ్ల జేజియా, కొండపల్లి సతీష్, పాడిశెట్టి శైలజ, తానాల అశోక్‌తో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పర్వతిన వెంకటనారాయణను ఘనంగా సత్కరించారు. వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరావు, సాగునీటి సంఘ అధ్యక్షు డు, బాబు, సొసైటీ అధ్యక్షుడు ఎర్రబ్బు, మేకా జేజిబాబు, పీ.వీర్రాజు, పంచాయతీ కార్యదర్శి పీ.శ్రీనువాస్, తదితరులు పాల్గొన్నారు.


సత్కరిస్తున్న కూటమి నాయకులు

కుందూరులో పొలంబడి


రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ నాగకుమార్

కె.గంగవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : వరి పంటకు ప్రకృతి వ్యవసాయ విధానంలో కషాయాలు ఉపయోగించడం వల్ల శత్రు పురుగులు నాశనమై మిత్రపురుగులు వృద్ధి చెందుతాయని వ్యవసాయశాఖ రామచంద్రాపురం ఏడీఏ టీ. నాగకుమార్ అన్నారు. శుక్రవారం కుందూరులో పొలంబడి కార్యక్రమాన్ని ఏవో ఏ.సద్గురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కుందూరు సొసైటీ చైర్మన్ జగతా వెంకట రమణారావు, కూటమి నేతలు మేడిశెట్టి బాబి, కొరిపెల్ల సురేష్, చిర్రా సురేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రేవతి, చంద్రశేఖర్, కృష్ణతేజ, తదితరులు పాల్గొన్నారు.

'బకాయిలు వెంటనే విడుదల చేయాలి'

కపిలేశ్వరపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : అంగరలో శ్రీ గణపతి చేనేత సహకార సంఘం కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సమైఖ్య సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగర సొసైటీ వద్ద చేనేత కార్మికులు 6వ రోజు శుక్రవారం నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సమైఖ్య సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ గుత్తుల తులసీగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరమామిడి గంగారామ్ విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం బకాయిలు విడుదలయ్యే వరకు బీసీ సంక్షేమ సంఘం వారి వెంట ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీ సమైక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ జి. నాగేశ్వరరావు, ప్రచార కమిటీ చైర్మెన్ వాసా రాము, రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులు డి. వేణు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు బి. భూలోకం, రాష్ట్ర కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. వాసు, జిల్లా కమిటీ ఇరగవరం మండలం అధ్యక్షులు కె. రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు అంగర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

వైభవంగా గరుడ వాహనసేవ

రాయవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : వెదురుపాకలో విజయదుర్గా అమ్మవారి రథోత్సవం, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి గరుడ వాహనసేవ గురువారం వైభవంగా సాగింది. విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారిని రాజరాజేశ్వరిదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేకపూజలు జరిపారు. ఉత్సవమూర్తిని రథంపైన, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని గరుడవాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు అమ్మవారికి హారతులు ఇచ్చారు. గాడ్‌ను యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఎం. హనుమంతరావు సందర్శించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అమ్మవార్ని దర్శించుకుని గాడ్ ఆశీస్సులు పొందారు. పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీబాపిరాజు, పీఆర్వో బాబీ, సేవాసమితి సభ్యులు బుజ్జి, గాదే సత్య వెంకటకామేశ్వరి భాస్కరనారాయణ, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గా, భక్తులు పాల్గొన్నారు.


నిమజ్జనానికి విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాయవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రాయవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రాపురం డీఈఈ కే.రత్నాలరావు తెలిపారు. శుక్రవారం డీఈఈ మాట్లాడుతూ ప్రకటించారు.

మహనీయుడిబాటలో పయనిద్దాం

● ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు పూజ్య బాపూజీ ఆశయ సాధన కోసం నేటి తరం పాటుపడాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బూరుగుంట చెరువుగట్టు వద్ద వున్న మహనీయుడు విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఆయన గురువారం పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, గడి రాంబాబు, కౌన్సిలర్ కాశిన కాశీవిశ్వనాథం, గుప్తా అప్పన్నబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 22వ వార్డులో అసంపూర్తిగా నిలిచిపోయిన శెట్టి బలిజ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణ పనుల నిధులు లేమితో ముందుకు సాగలేదు. దీంతో సంఘీయులు ఎమ్మెల్యే వేగుళ్లను కలిసి పనులు పూర్తిచేయాలని కోరగా, మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ.20 లక్షలు మంజూరు చేయడంతో గురువారం ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, ఏఎంసీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మచ్చా నాగబాబు, మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మండపేట సహకార సంఘ అధ్యక్షుడు కుక్కల రామారావు, 22వ వార్డు కౌన్సిలర్ బొక్కా సరస్వతి, మాజీ కౌన్సిలర్ బండి గోవింద్, మేడిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. తర్వాత పట్టణంలోని గాంధీనగర్ రైతు బజారు వద్ద నూతనంగా నిర్మించే రామాలయం పనులకు ఎమ్మెల్యే గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మచ్చా నాగబాబు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, బొడ్డురామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా ఉపవాస ఉజ్జీవ పండుగలు

మండపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బెతెస్థ ప్రార్థనా మందిరం సంఘ కాపరి బిషప్ డా.చిలుకూరి ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన సూర్య కన్వెన్షన్ హాల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉపవాస ఉజ్జీవ పండుగలు ఘనంగా జరిగాయి. దైవసేవకులు రెవ.డా.షేక్ మఖ్బుల్, బ్రదర్ జార్జ్ బుష్, బ్రదర్ శామ్యూల్ కర్మోజీ, బ్రదర్ సీహెచ్ కిరణ్‌కుమార్ ఉజ్జీవ ప్రసంగాలు చేశారు. అనేకుల కోసం ప్రార్థనలు జరిపారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు, బెతెస్థ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న పాస్టర్ ఉదయ్‌భాస్కర్

లఘు చిత్రం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

మండపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండపేట పట్టణానికి చెందిన కొటిపల్లి భాస్కర ఫణీంద్ర రూపొందించి నిర్మించిన స్వచ్ఛభారత్ ఆరోగ్యభారత్ లఘుచిత్రం వాల్ పోస్టర్‌ను మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండపేట ఆదిత్య జూనియర్‌కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న కోటిపల్లి భాస్కర ఫణీంద్ర గ్లోబల్ మీడియా ద్వారా రూపొందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తండ్రి, తనయుడిని అభినందించారు.

నరజాడ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

కె.గంగవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నరజాడ ప్రాథమిక పాఠశాలకు రూ. 12 వేలు విలువచేసే ప్రింటర్‌ను దాతలు బహూకరించారు. అముజూరు సొసైటీ అధ్యక్షుడు పెంకే గోవిందరాజు, తదితరులు శుక్రవారం దీనిని పాఠశాలకు అందజేశారు. దాత చోడి చినకొండ, తదితరులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రయోజనం


శివలలో జీఎస్టీ ప్రయోజనాలు వివరిస్తున్న నాయకులు

కె.గంగవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో రైతులు, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని యర్రపోతవరం డీసీ అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్ అన్నారు. శుక్రవారం శివలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ అనసూరి సాయి, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి నిమజ్జనం

కపిలేశ్వరపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం గౌతమీ గోదావరి నదిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా దేవీ అమ్మవారి నిమజ్జనం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కపిలేశ్వరపురం, టేకి, అంగర, తదితర గ్రామాల నుంచి అమ్మవారిని డప్పువాయిద్యాలు, విచిత్రవేషాలతో, బాణాసంచానడుమ గ్రామాలలో ఊరేగుతూ గౌతమీ నదికి తీసుకువచ్చి అక్కడ పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో అమ్మవారిని నిమజ్జనం చేశారు. అంగర పల్లపువీధిలో అమ్మవారికి ఆడపడుచులు సారె సమర్పించారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషిచేయాలి

కపిలేశ్వరపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు, అహింసామూర్తి, జాతిపిత మహాత్మాగాంధీజీ ఆశయసాధనకు యువత కృషిచేయాలని కపిలేశ్వరపురం గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీజీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నెక్కంటి శ్రీరాంజీ, మండల టీడీపీ అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు, దేవస్థానం చైర్మెన్ కామిని అచ్యుతరామారావు, కార్యదర్శి కె. శివచక్రవర్తి, సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొని మాట్లాడారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి డి. శివకుమారి, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


కపిలేశ్వరపురంలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

వైభవంగా నవగ్రహాల విగ్రహ ప్రతిష్ఠ


భక్తాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించిన దృశ్యం

కపిలేశ్వరపురం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురం పెద్దవంతెన వద్ద నున్న శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో గురువారం నవగ్రహాల విగ్రహప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విగ్రహదాతలు చామర్తి సూర్యనారాయణ మూర్తి కుటుంబ సభ్యులు అందజేసిన నవగ్రహ విగ్రహాలను వేదపండితులు తంగిరాల దత్తాత్రేయశర్మ పర్యవేక్షణలో పలువురు పండితులు విగ్రహప్రతిష్ఠను వేదమంత్రోశ్చరణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో మేలు

» ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

» పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు

» గోపాలపురం, లొల్లలో ట్రాక్టర్ ర్యాలీలు


రావులపాలెంలో ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

రావులపాలెం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0తో ప్రజలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌ను కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నూతన జీఎస్టీతో అందుబాటులోకి వచ్చిన ధరల విషయాలపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు మేలు చేకూర్చే విధంగా జీఎస్టీ తగ్గింపు కలగడంతో శుక్రవారం అన్నదాతలు గోపాలపురం నుంచి రావులపాలెం వరకూ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల నేతృత్వంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ట్రాక్టర్ల కొనుగోలుపై 12శాతం ఉన్న జీఎస్టీ 5శాతానికి తగ్గినట్టు చెప్పారు. దీంతో ఒక్కో ట్రాక్టర్‌కు రూ.48 వేలు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణరెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ముత్యాల బాబ్జి, చిన్నం శ్రీనివాసరెడ్డి, నందం సూరిబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, దొనేపూడి దుర్గ పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని లొల్ల గ్రామం నుంచి ఆత్రేయపురం వరకూ రైతులు నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీని టీడీపీ మండలాధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు ర్యాలీని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం పేదల కోసం జీఎస్టీ తగ్గించి ఎంతో మేలు చేకూర్చుందన్నారు. తద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరమని ర్యాలీ ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్ కరుటూరి నరసింహరావు, మండల వ్యవసాయాధికారి భార్గవమహేష్, నాయకులు వెత్సా అనిల్, సొసైటీ అధ్యక్షుడు మేడిద సత్తిబాబు పాల్గొన్నారు.


లొల్ల వద్ద ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

సమగ్ర శిక్ష జీసీడీవో భీమారావు

ఆత్రేయపురం/ఆలమూరు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వృత్తి విద్య నైపుణ్యంతో ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చునని సమగ్ర శిక్ష జీసీడీవో ఎంకే భీమారావు పేర్కొన్నారు. మండలంలోని పేరవరం ఉన్నత పాఠశాలలో ఫుడ్‌ప్రొసెస్సింగ్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంటర్న్‌షిప్ నిర్వహిస్తున్న విద్యార్థులను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం బేకరీ, స్వీట్‌స్టాల్, టీస్టాల్స్‌లలో శిక్షణ పొందుతున్న వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో వృత్తి విద్యను నేర్చుకోవాలన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, టి.శ్రీనివాస్, కె.రమేష్, భాగ్యవతి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దసరా సెలవుల్లో ఆలమూరులోని జడ్పీ గరల్స్ హైస్కూల్‌లో బాలికలకు బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్సులపై అంతర్గత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి జీసీడీవో భీమారావు విచ్చేసి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారితో కొద్దిసేపు మాట్లాడారు. విద్యతో పాటు సమాంతరంగా స్కిల్స్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెడితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కమల, ఉపాధ్యాయుడు కామవరపు మల్లికార్జునరావు, కోర్సు శిక్షకురాలు మాదాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాహన మిత్రకు 360 మంది ఎంపిక

ఆలమూరు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలో వాహన మిత్ర పథకానికి 360 మంది ఎంపికైనట్లు ఎంపీడీవో ఎ.రాజు తెలిపారు. మొత్తం 387 మంది దరఖాస్తులు చేసుకోగా 360 మందికి అన్ని అర్హతలు ఉన్నట్టు గుర్తించి ఎంపిక చేసినట్టు చెప్పారు. ఆలమూరులో 59 మంది, బడుగువానిలంక 7, చెముడులంక 10, చింతలూరు 28, చొప్పెల్ల 61, గుమ్మిలేరు 9, జొన్నాడ 25, మడికి 46, మోదుకూరు 12, మూలస్థానం 28, నర్సిపూడి 44, పెదపళ్ల 8, పెనికేరు 21, పినపళ్ల 22, సంధిపూడిలో ముగ్గురిని ఎంపిక చేసినట్టు ఎంపీడీవో పేర్కొన్నారు.రావులపాలెంలో జరిగే నియోజకవర్గ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా చెక్కులను అందించనున్నట్టు చెప్పారు.

వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న నిత్య అన్నదాన పథకానికి పి.గన్నవరం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన నార్ని సత్యనారాయణ-ఈశ్వరి దంపతులు రూ.1,11,116 విరాళం సమర్పించారు. దాతలకు ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావు స్వామి వారి చిత్రపటం అందజేశారు.శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా ప్రసాద్



ఆత్రేయపురం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడిపూడి మెయిన్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎస్‌వీఎస్ఎస్ ప్రసాద్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా ఎంపికైనట్టు ఎంఈవోలు ప్రసాదరావు, సత్యనారాయణ తెలిపారు. మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు రాజానగరం మండలం కొండగుంటూరులో ఇంగ్లీస్ సబ్జెక్టులో ప్రసాద్ ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకూ శిక్షణ అందించనున్నట్టు ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.

ఉమాకొప్పేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా సుబ్బారావు



కొత్తపేట, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ పాలక మండళ్లు ఆలయాల అభివృద్ధి కృషి చేయాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా ఫైలవరపు సుబ్బారావు, సభ్యులుగా తోట కళ్యాణచక్రవర్తి, యర్రంశెట్టి శ్రీనివాసరావు, బయ్యే వెంకన్న, పిప్పర షణ్ముఖధర్మమిత్ర, జంపా కృష్ణకుమార్, నక్కా శైలజ, శిరంగి అనంతలక్ష్మి, కంకటాల లత, పిల్లంగోరు నాగమణి, గుత్తుల నాగమణితో దేవస్థానం ఈవో ప్రమాణస్వీకారం చేయించారు.

రాజరాజేశ్వరిగా మాణిక్యాంబ తల్లి

» ఘనంగా విజయదశమి వేడుకలు

» దుర్గమ్మ ఆలయాల్లో పూజలు

» వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


వేగాయమ్మపేటలో శమీపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ద్రాక్షారామ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): భీమేశ్వరాలయంలో మాణిక్యాంబ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. మాణిక్యాంబ అమ్మవారు రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.మాణిక్యాంబ అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. మాణిక్యాంబ అమ్మవారికి ఉదయం లక్షకుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించగా మధ్యాహ్నం శ్రీచక్రనవావర్ణార్చన, ప్రదోషకాలార్చన, ధూపసేవ, పల్లకీ సేవ సాయంత్రం లక్షకుంకుమార్చన సువర్ణ, రజత పుష్పార్చన అనంతరం సప్తహారతులు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. రాత్రి వేగాయమ్మపేటలో శమీపూజ జరిపారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ, వాడ్రేవు సుందర రత్నాకరరావు ఆలయ అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

దర్శించుకున్న ప్రముఖులు..

విజయదశమి సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని గురువారం హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లికార్జునరావు దంపతులు, యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కమిషనరు ఏవీడీ భవానీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. అలాగే శుక్రవారం అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబలను దర్శించి పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందుకున్నారు.



కొత్తపేట: మండలంలోని కొత్తపేట బి.సావరంలో కొలువై ఉన్న విజయకనకదుర్గమ్మ, బోడిపాలెం కనకదుర్గమ్మ ఆలయాలకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకమ పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఆలమూరు: దుర్గమ్మ అమ్మవారిని రాజరాజేశ్వరీగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరు మండలం పెదపళ్ల పోలేరమ్మ ఆలయం వద్ద మహిళలు అమ్మవారికి సారె ఏర్పాటు చేసి భారీ పూజలు చేశారు. పలు రకాల స్వీట్స్‌తో నైవేద్యం పెట్టారు. పలు గ్రామాల్లో మహిళలు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.రాత్రి పలు ఆలయాల్లో శమీపూజలు చేశారు.

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గ్రామంలో ఉన్న విజయకనకదుర్గమ్మకు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ సారె, చీరలను సమర్పించారు. చైర్మన్, ఆలయ ఈవో నల్లం సూర్యచక్రధరరావులతో పాటు గ్రామసుథలు, ఆలయ సిబ్బంది సారె చీరలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అలాగే దశమి సాయంత్రం భక్తిశ్రద్ధలతో శమి పూజలు నిర్వహించారు.

రావులపాలెం: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులు రావులపాలెం మండలంలోని అమ్మవారి ఆలయాలలోను, భవానీ మండపాల వద్ద ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి ఈతకోట జాతీయ రహదారి చెంతనే ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శమి పూజ జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ని దర్శించుకున్నారు. రావులపాలెం కాలువ గట్టునున్న కనకదుర్గమ్మ ఆలయంలో అష్టోత్తర పూజలు తదితర కార్యక్రమాలు జరిగాయి.


పెదపళ్లలో రాజేశ్వరీదేవికి సమర్పించిన సారె


ద్రాక్షారామ: బుర్రా వారి వీధి ఏనుగు

ఘనంగా ఏనుగుల సంబరం

ద్రాక్షారామ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): విజయ దశమి సందర్భంగా ద్రాక్షారామలో ఏనుగుల సంబరం ఘనంగా జరిపారు. గురువారం రాత్రి బుర్రా వారి వీధి, నున్న వారి వీధి, కర్రి వారి వీధి ఏనుగుల సంబరం నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణతో ఏనుగులు మిరుమిట్లు గొలిపాయి. బ్యాండు మేళాలు, కోయనృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఊరేగింపు జరిపారు. నున్నవారి వీధి, బుర్రవారి వీధి ఏనుగులు ద్రాక్షారామలో సూర్యవీధి నుంచి వెలంపాలెం మీదుగా చంద్రవీధి భీమేశ్వరాలయానికి ఊరేగింపు జరిపారు. కర్రి వారి వీధి ఏనుగును కర్రివారి వీధి నుంచి యానం సెంటర్ మీదుగా ద్రాక్షారామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ద్రాక్షారామ పీహెచ్‌సీ అదనపు గదులు ప్రారంభం

ద్రాక్షారామ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన అదనపు గదులను సంకురాత్రి ఫౌండేషన్ అధినేత పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ ప్రారంభించారు. మెండు చారిటబుల్ ట్రస్టు అధినేత మెండు సాయి ఈశ్వరస్వామి, మెండు చక్రపాణి చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవానీ, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సత్యనారాయణ, డివిజినల్ మెడికల్ అధికారి డాక్టర్ ఎస్.ప్రశాంతి, వైద్యాధికారులు డాక్టర్లు రత్నసుధ, సందీప్ నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి బిజీ షెడ్యూల్ కారణంగా హాజరు కాలేకపోయిన కార్మిక శాఖా మంత్రి సుభాష్ పీహెచ్‌సీ అదనపు గదులు నిర్మించిన మెండు చారిటబుల్ ట్రస్టు అధినేతలను అభినందించారు.


పీహెచ్‌సీలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన దృశ్యం